News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్
NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :34 | ఖమ్మం | బుధవారం,మార్చి 20, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

నేడే ప్రారంభం
శ్రీ సాయి న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

20-03-2024 బుధవారం ఉదయం గం॥ 10-30 ని॥లకు

ప్రారంభోత్సవ అహ్వానము
విచ్చేయుచున్న
గౌ॥ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు
వ్యవసాయ మరియు చేనేత శాఖామాత్యులు
గౌ॥ శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు
రెవెన్యూ గృహనిర్మాణ మరియు సమాచార శాఖామాత్యులు

గౌ॥ మాలతీ గారు
డి.యం.హెచ్.వో. , ఖమ్మం.

గౌ॥ శ్రీ . కంభంపాటి నారాయణరావు గారు
IMA ప్రెసిడెంట్

గౌ॥ శ్రీ .సామాల అమరనాథ్ గారు
శ్రీసాయి ఇ.ఎన్.టి. హాస్పిటల్, ఖమ్మం

గౌ॥ శ్రీ . కె.జగదీష్ గారు
IMA జనరల్ సెక్రటరీ

గౌ॥ శ్రీ . బి.జి. క్లెమెంట్ గారు
41వ, డివిజన్ కార్పోరేటర్, ఖమ్మం

కావున తామంతా ఆహ్వానితులు....

ఆహ్వానించువారు :

డా॥ ఎ.హర్షవర్ధన్
న్యూరో ఫిజిషియన్ (మధురై)

మోదుగు వీరభద్రం
శ్రీసాయి న్యూరో మల్టీ స్పెషాలిటి మేనేజ్‌మెంట్

NST రోడ్ ,బాలాజీ నగర్, క్యూర్ హాస్పిటల్ ప్రక్కన, ఖమ్మం.

News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :34 | ఖమ్మం | బుధవారం,మార్చి 20, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

పరేషాన్ లో మల్లారెడ్డి! కాంగ్రెస్ గేట్లు క్లోజ్ చేసిందా.?

మైనంపల్లి ధర్నాకు కారణమదేనా?

ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారా..?

రాయబారానికి వచ్చిన బీఆర్ఎస్ లీడర్లతో తాను పార్ట్ టైం పొలిటీషియన్ ను అని కామెంట్

తనకు బిజినెస్ లే ముఖ్యమని వ్యాఖ్య

2 పార్టీల్లో ఏదో ఒక దాంట్లో చేరతానని క్లారిటీ!

సీకే న్యూస్ హైదరాబాద్ : వరుస పరిణామాలు మాజీ మంత్రి మల్లారెడ్డికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గతంలో తాను కాలేజీకి వేసుకున్న రోడ్డును ఇటీవలే మున్సిపల్ అధికారులు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆయన అల్లుడు, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి చెందిన ఇంజినీరింగ్ కాలేజీలో చెరువు శిఖం భూమిని ఆక్రమించి నిర్మించిన భవనాలను ఇరిగేషన్ అధికారులు కూల్చివేశారు. వరుస పరిణామాలతో టెన్షన్ పడ్డ మల్లారెడ్డి హుటాహుటిన వేం నరేందర్ రెడ్డిని కలిశారు. కూల్చివేతలు ఆపాలని వేడుకున్నారు. అంతటితో ఆగక మరుసటి రోజు బెంగళూరులో ప్రత్యక్షమయ్యారు. కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తో భేటీ

వివరాలు 2లో..

ప్రధాని మోదీపై ఈసీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

- జగిత్యాల సభలో ప్రధాని మోదీ 'శక్తి' వ్యాఖ్యలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు, భట్టివిక్రమార్క
- రాహుల్ గాంధీ 'శక్తి' వ్యాఖ్యల్ని ప్రధాని నరేంద్రమోదీ వక్రీకరించారని ఫిర్యాదు
- ప్రధాని మోదీ వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘన కిందకే వస్తాయన్న కాంగ్రెస్ నేతలు
- రాహుల్ గాంధీపై ఉద్దేశ్యపూర్వకంగా అబద్ధపు ప్రచారం చేశారన్న మల్లు భట్టివిక్రమార్క

వివరాలు 2లో..



మెడికల్ దందా ను ఆపేదేవరు..?

- అంతా మా ఇష్టం.... • మేము నిబంధనలు పాటించకపోయిన చల్తా...
- మాకూ పొలిటికల్ పవర్ వుందీ...మాకూ మంత్రులు తెలుసు...
- మేము వారితోనే ఓపెనింగ్లు చేయించాము. మమ్మల్ని అడిగేదేవరు..
- డబ్బులు పెట్టీ కొన్నావా... స్వతాహాగా చదివి సాధించుకున్న పత్రాలా..?
- పుట్టగొడుగుల్లా ప్రైవేట్ ఆసుపత్రులు..బోర్డ్ లపై ఒకరు.. వైద్య సేవల్లో మరొకరు..? • అన్నింటా కమిషన్లే..
- నిరుపేదోడి రక్తాన్ని జలగలా పీలుస్తున్న కొన్ని ప్రైవేట్ వైద్యశాలలు..? • ఆస్పత్రుల్లో హైదరాబాద్ బృందం తనిఖీ...
- రెండు దవాఖానాల సీజ్, ఐదింటికి నోటీసులు... • అనుమతుల్లేక, నిబంధనలు పాటించక పోవడమే కారణం..

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ :అంతా మా ఇష్టం... మేముచెప్పిందే వేదం.. మేము రాసిందే శాసనం... మేము అడిగిన బిల్లు ఇవ్వాల్సిందే.. మాకు రాజకీయ పలుకుబడి పొలిటికల్ పవర్ అన్ని ఉన్నాయి...అందుకే ఈవ్యాపారం మూడు ఒపి లు ఆరు సర్జరీలుగా వెలసిల్లుతోంది అన్నట్లుగా తయారైంది ఖమ్మం నగరం.. ఖమ్మం జిల్లా కేంద్రంలోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల యజమాన్యాలు పేషంట్ల వద్ద నుంచి పిజుల రూపంలో నిలువు దోపిడిగా..ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ప్రభుత్వ అనుమతులు లేకుండా.. ప్రైవేట్ ఆస్పత్రిలను ఏర్పాతు చేసుకుని, సరైన ధృవపత్రాలు లేకుండా దర్జాగా చలామణి అవుతున్న కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యాల తంతు ఈవిధంగా ఉంది.. తక్కువ సమయంలో ఎక్కువ జనార్ధన రావాలంటే.. ఒక రియల్ ఎస్టేట్ రంగం, మరొకటి వైద్య వ్యాపార రంగమేనని జగమెరిగినసత్య%శీ%. అయితే నిరుపేద రోగులనుంచి అన్ని వర్గాల వారి వరకు సదరు వ్యక్తి అత్యవసర వైద్య చికిత్స పరిస్థితి, యాక్సిడెంట్ కేసు అయితే చాలు... లేదా అత్యంత ప్రమాదకరమైన కేసులు అయితే.. ఆసుపత్రికి అవతలివాడి ప్రాణాలు నిలుపుతున్నామని ఒక్క చర్యతో డబ్బులు రావాల్సినంత...కావాల్సినంత లాగేస్తున్నారనేది ఖమ్మం ప్రజలు ఆరోపిస్తున్నారు... అసలు ఆసుపత్రులకు ఉండాల్సిన నియమ నిబంధనలు ఏంటి..? సదరు డాక్టర్ చదువుకు అర్హత ఏంటి?కొంతమంది డాక్టర్లు విదేశీ ప్రైవేటు యూనివర్సిటీలలో చదివి అర కొర వైద్య%శీ%తో కొంతమంది వైద్యులు కూడా ఖమ్మం జిల్లా కేంద్రంలో పాగా వేశారనేది సమాచారం.. గతంలో హైదరాబాద్ నగరంలో ఫేక్ సర్టిఫికెట్లతో చలామణి అవుతున్న వైద్యుల భరతం పట్టిన మీడియా ఘటన కూడా మన అందరికి తెలిసిందే.. ప్రస్తుతం ఖమ్మం జిల్లా కేంద్రంలో ఫెర్టిలిటీ సెంటర్లపై వైద్య ఆరోగ్యశాఖ తమ కొరడా ఝులిపించి అనేక అమాయకుల ధన, ప్రాణాలు, కాపాడవచ్చు... అయితే అనుమతుల్లేని ఫెర్టిలిటీ సెంటర్లకు చెక్ పెట్టేందుకు శ్రీకారం చుట్టిన వైద్యఆరోగ్య శాఖ బృందం ఖమ్మం జిల్లా కేంద్రంలో నూతనంగా వెలుస్తున్న అనుమతులు లేని సదరు వైద్యుడికి సర్టిఫికెట్ ఆవైద్యశాలలో పనిచేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది, ధ్రువపత్రాలు మరియు ఆసుపత్రికి ఉండాల్సిన నిబంధనలు తదితర అంశాలన్నింటిపై కూడా వైద్యఆరోగ్యశాఖ భరతం పట్టాలని ఖమ్మం జిల్లా ప్రజానికం విజ్ఞప్తి చేస్తుంది... అయితే కొంతమంది వైద్యులు డబ్బులు ఇచ్చి ప్రైవేట్ సంస్థలచే అవార్డులను కొనుగోలు చేసి తామే నెంబర్ వన్ అంటూ ప్రచారం కొనసాగిస్తూ.. సామాజిక మాధ్యమాల్లో కొన్ని పత్రికల్లో తామే నెంబర్ వన్ అంటూ సదరు కొంతమంది వైద్యులు బాహాటంగా చెప్పుకుంటున్నారని ప్రచారం.. ఇలాంటి వారిపై కూడా సంబంధిత శాఖ అధికారులు కాస్త నజర్ పెట్టి అమాయక జనం ధన, ప్రాణాలు కాపాడాలని ప్రజలు నూతన ప్రభుత్వానికి,సంబంధిత శాఖ అధికారులను వేడుకుంటున్నారు. మరికొంతమంది వైద్యులు తమకు తానే సినియర్ వైద్యులు మంటూ.. బిల్డప్ ఇస్తూ..వారీ కింది సహాయకులతో ఫోన్లు మాట్లాడిస్తూ..

2026 నాటికి భారత్ లో బుల్లెట్ రైలు పరుగులు

- భారత్ లో 508.17 కి.మీ మేర బుల్లెట్ రైలు కారిడార్
- 2.58 గంటల్లో అహ్మదాబాద్ నుంచి ముంబయికి!
- తొలుత సూరత్ నుంచి బిలిమోరా వరకు బుల్లెట్ రైలు

సీకే న్యూస్ హైదరాబాద్ : జపాన్, చైనా, అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాల్లో ప్రజా రవాణా కోసం బుల్లెట్ రైళ్ల వంటి అత్యాధునిక రైళ్లను ఉపయోగిస్తుంటారు. గత కొన్ని దశాబ్దాలుగా బుల్లెట్ రైళ్లు వేగానికి పర్యాయపదంగా నిలుస్తున్నాయి. భారత్ లోనూ బుల్లెట్ రైళ్లను ప్రవేశపెట్టాలన్నది ఏళ్ల తరబడి వినిపిస్తున్న ప్రతిపాదన.

వివరాలు 2లో..

14 లోక్ సభ సీట్లు తప్పకుండా గెలుస్తాం

- హైదరాబాద్‌లో ఆశించిన సీట్లు గెలుచుకోలేదు.. అందుకే 65కి పరిమితమయ్యాయన్న షబ్బీర్ అలీ
- 100 రోజుల్లోనే ఆరింట 5 గ్యారెంటీలు అమలు చేశామని వెల్లడి
- కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పుతో చిప్ప చేతికి ఇచ్చారని విమర్శ

వివరాలు 2లో..

కాంగ్రెస్ పార్టీలో చేరిన వైసీపీ ఎమ్మెల్యే ఆర్థర్

కర్నూలు జిల్లాలో వైసీపీకి ఎదురుదెబ్బ

వైసీపీని వీడి కాంగ్రెస్ లోకి వెళ్లిన ఆర్థర్

ఆర్థర్ కు హస్తం కండువా కప్పిన షర్మిల

వివరాలు 2లో..

ఈడీ రిమాండ్‌ను రద్దు చేయండి

సుప్రీంకోర్టులో కవిత రిట్ పిటిషన్

- కవిత తరపున రిట్ పిటిషన్ దాఖలు చేసిన న్యాయవాది
- కవితను వెంటనే విడుదల చేయాలని పిటిషన్‌లో పేర్కొన్న న్యాయవాది
- ములాఖత్ సమయంలో కవితను కలిసి వెళ్లిన కేటీఆర్

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ : ఢిల్లీ మద్యం కేసులో అరెస్టైన కవిత సుప్రీంకోర్టులో మరో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈడీ రిమాండ్‌ను రద్దు చేయాలంటూ భారత అత్యున్నత న్యాయస్థానంలో కవిత తరఫున ఆమె న్యాయవాది పిటిషన్

పరేషాన్ లో మల్లారెడ్డి!

కాంగ్రెస్ గేట్లు క్లోజ్ చేసిందా.?

- మొదటి పేజి తరువాయి

అయ్యారు. తనను పార్టీలో చేర్చుకోవాలంటూ ప్రాధేయపడ్డారని ప్రచారం జరిగింది. ప్రియాంక, సోనియా అపాయింట్ మెంట్ ఇప్పించాలని కోరినట్టు మీడియాలో కథనాలు వచ్చాయి. తానసలు పార్టీలో చేరేందుకు వెళ్లలేదని, డీకే ను బిజినెస్ పనిమీదే కలిశానంటూ మీడియాకు చెప్పారు మల్లారెడ్డి. ఆ తర్వాత సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయారు.

నేను పార్ట్ టైం పొలిటీషియన్ ను..

మల్లారెడ్డి ప్రయత్నాన్ని విరమింపజేసేందుకు బీఆర్ఎస్ రంగంలోకి దిగింది. ఆయనతో చర్చలు జరిపేందుకు ప్రతినిధి బృందాన్ని పంపించగా తాను పార్ట్ టైం పొలిటీషియన్ అని తనకు వ్యాపారాలే ముఖ్యమని సమాధానం చెప్పారు. రెండుపార్టీలతో టచ్ లో ఉన్నానని, ఏదో ఒక పార్టీలో చేరతానని చెప్పారని తెలుస్తోంది. దీంతో ఆయన కాంగ్రెస్ లో చేరతారా..? బీజేపీవైపు అడుగులు వేస్తారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది

కాంగ్రెస్ గేట్లు మూసుకున్నట్టేనా..?

మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక సాధ్యం కాదనే చర్చ మొదలైంది. మల్లారెడ్డి మంత్రిగా కొనసాగిన సమయంలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. తొడగొట్టి సవాలు విసిరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మాటమార్చారు. తామిద్దరం స్నేహితులమంటూ మాటమార్చే ప్రయత్నం చేశారు. కబ్జాలపై ప్రభుత్వం కొరడా ఝుళిపించడంతో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఆశ్రయించారు. ఆ తర్వాత డీకే శివకుమార్ ను కలిశారు వర్కవుట్ కాలేదు. నిన్న మల్లారెడ్డి యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళనకు దిగడంతో వారికి మద్దతుగా మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు పాల్గొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆయనను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోకపోవచ్చునే చర్చనడుస్తోంది. దీంతో ఆయన బీజేపీ వైపు చూసే అవకాశం ఉందనే చర్చ మొదలైంది.

14 లోక్ సభ సీట్లు తప్పకుండా గెలుస్తాం

పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో కనీసం 14 లోక్ సభ సీట్లు గెలుస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత షబ్బీర్ అలీ ధీమా వ్యక్తం చేశారు. ఆయన ఎన్టీవీ 'ఫేస్ టు ఫేస్' కార్యక్రమంలో మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లో ఆశించిన సీట్లు గెలుచుకోలేదని అందుకే కాంగ్రెస్ స్థానాలు 65కు పరిమితం అయినట్లు చెప్పారు. ఆరు గ్యారెంటీలు సహా ఇవ్వని హామీలను కూడా తాము అమలు చేస్తున్నామన్నారు. 100 రోజుల్లో ఆరింట ఐదు గ్యారెంటీలు అమలు చేయడం సాధారణ విషయం కాదన్నారు. కానీ కేసీఆర్ పదేళ్ల కాలంలో ఆయన చెప్పిన వాటిలో 10 శాతం కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. పైగా 4 వేల ప్రభుత్వ పాఠశాలలు మూతబడ్డాయన్నారు. తమకు కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పుతో చిప్ప చేతికి ఇచ్చారని మండిపడ్డారు. అయినప్పటికీ పథకాల విషయంలో కేసీఆర్‌లా తాము మోసం చేయబోమని... ఆర్థిక పరిస్థితి బాగాలేదని... ఇప్పటికే ఐదు గ్యారెంటీలు అమలు చేశామన్నారు. మిగతా వాటిని కూడా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం వచ్చి మూడు నెలలు కాలేదు... అప్పుడే విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. అలా విమర్శించే వారికి సిగ్గుండాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఆరోపించారు. కాళేశ్వరం సహా వివిధ ప్రాజెక్టుల్లో

బీఆర్ఎస్ అవినీతిపై పూర్తి నివేదిక తర్వాత చర్యలు తీసుకుంటామని తెలిపారు. మేడిగడ్డపై పకడ్బందీగా విచారణ జరిపిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అవినీతిపై బీజేపీ తమను ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ పదేళ్లపాటు అధికారంలో ఉండి ఏమీ చేయలేదని... కానీ తాము అన్ని నివేదికల తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు.

మెడికల్ దందా ను ఆపేదేవరు?

- మొదటి పేజి తరువాయి

ఏదైనా అంశం గురించి డాక్టర్ సలహా కోసం మీడియా వారు ఫోన్ చేస్తే ఫోన్ కు కూడా స్పందించకుండా వైద్య సమస్యకు సలహా ఇవ్వకుండా వున్నవారు సైతం మన ఖమ్మంలో తిష్టవేశారనేది సమాచారం. కాగా కొన్ని ప్రైవేట్ ఆస్పత్రిలో అమాయక జనం నుంచి దోచుకుంటున్న అధిక దోపిడీ, అధిక ఫీజులు.. ఇతర అన్ని విభాగాలలో వారికి వచ్చే కమిషన్లు, ఆస్పత్రిలో అనుమతి అంశం, అందరి వైద్యుల సిబ్బంది సరైన ధ్రువపత్రాలు, ఆసుపత్రి ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతి, ఉండాల్సిన నిబంధనలు నిఖచ్చిగా ఉండే విధంగా..నిభందనలు అమలు జరిగే విధంగా నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని చర్యలు చేపట్టాలని, అపుడే సామాన్య నిరుపేద ప్రజల ఆర్థిక కష్టాలు తొలగిపోతాయని ప్రజలు భావిస్తున్నారు..ఒక డిప్యూటీ సీఎం ఇద్దరు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో ఈ ప్రైవేట్ ఆస్పత్రిలలో జరుగుతున్న దోపిడీకి చెక్ పెట్టి, ప్రభుత్వ అనుమతులకనుగుణంగా ప్రైవేట్ వైద్యశాలలు పనిచేసే విధంగా ప్రైవేటు వైద్యశాల యాజమాన్యాలు పనిచేసే విధంగా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని జనం అంటున్నారు..అర్హత లేని వైద్యులు, ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ వైద్యశాలలపై కూడా కొరడా ఝులిపించి వాటిని సీజ్ చేయించాలని ఖమ్మం ప్రజానీకం కోరుకుంటుంది..

ఈ ఏడాదిలో 2 ప్రయివేట్ వైద్యశాలలు సీజ్, 5 ఆసుపత్రులకు షోకాజ్ నోటీసులు ఇచ్చి మేమున్నామనే ఉనికి చాటుకున్న వైద్య ఆరోగ్య శాఖావిభాగం..

ఖమ్మం జిల్లా కేంద్రంలోని పలుసంతాన సాఫల్య కేంద్రాలతో వివిధ ఆస్పత్రుల్లో హైదరాబాద్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్కు చెందిన బృందం సోమవారం తనిఖీలు నిర్వహించింది. ఈసందర్భంగా సరైన పత్రాలు, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రెండు ఆస్పత్రులను సీజ్ చేశారు. ఈమేరకు శ్రీఫెర్టిలిటీ సెంటర్, భారతి టెస్ట్యూబ్ బేబీ సెంటర్ ను సీజ్ చేసిన అధికారులు సోమవారం రాత్రి వెల్లడించారు. అలాగే, సరైన అనుమతులు లేకపోవడం, అర్హత కలిగిన వైద్యులను నియమించక పోవడం తదితర కారణాలతో ప్రవీణ, జోయా, లావణ్య, మాతృశ్రీ, బిలీఫ్ ఆస్పత్రులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు....

స్కూలు సమీపంలో పేలుడు పదార్థాలు కలకలం.. పరుగులు తీసిన విద్యార్థులు

బెంగళూరు సిటీలో ఇటీవల కాలంలో బాంబుల భయం పెరిగిపోయి. బాంబులు పెట్టి అనుకున్న టార్గెట్ ముగించుకుని సైలెంట్ గా తప్పించుకుంటున్నారు. దీనికి రామేశ్వరం కేఫ్ లో ఇటీవల జరిగిన బాంబు పేలుడు కేసుఓ నిదర్శనం అని ప్రజలు అంటున్నారు. ఇటీవల పాఠశాలలు, పోలీస్ స్టేషన్లకు బాంబు బెదిరింపు ఫోన్లు రావడం హాట్ టాపిక్ అయ్యింది. కర్ణాటక రాజధాని బెంగళూరు లో పేలుడు పదార్థాలు కలకలం సృష్టించాయి. నగరంలోని చిక్కనాయకనహల్లి ప్రాంతంలో ప్రైవేటు పాఠశాల పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో నిలిపి ఉంచిన ట్రాక్టర్‌లో పోలీసులు వీటిని గుర్తించారు. అందులో జిలెటిన్ స్టిక్స్, ఎలక్ట్రికల్ డిటోనేటర్లతోపాటు ఇతర పేలుడు పదార్థాలు ఉన్నట్లు వెల్లడించడంతో స్కూల్ లోని విద్యార్థులను, స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి.చిన్నారులు, వాళ్ల తల్లిదండ్రుల్లో ఆందోళనతో పరుగుతీశారు.ఆ ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తున్న సిబ్బంది తనిఖీల్లో భాగంగా వీటిని గుర్తించినట్లు తెలిపారు. ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు ఉన్నతాధికారి తెలిపారు. కొద్ది రోజుల క్రితం నగరంలో బాంబు పేలుడు ఘటన నేపథ్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో పేలుడు పదార్థాలు ప్రత్యక్షం కావడంతో స్థానికులు

బెంగళూరు
BENGALURU

ఆందోళన చెందుతున్నారు. బెంగళూరు నగరంలోని కుందనహళ్లిలోని రామేశ్వరం కేఫ్ బాంబ్ పేలుడు కేసు ఇంకా కొలిక్కి రాలేదు. ఇలాంటి సమయంలో బెంగళూరులోని బెళ్లందూరులోపి పాఠశాల ఆవరణం సమీపంలో పేలుడు పదార్థాలు లభ్యం కావడంతో బెంగళూరు ప్రజల్లో ఆందోళన మరింత పెరిగింది. రామేశ్వరం కేఫ్‌లో బాంబు పేలుడు నిందితుల ఆచూకీ కోసం పోలీసులు ఇంకా గాలిస్తున్నారు. అయితే రామేశ్వరం కేఫ్ బాంబు పేలుడు కేసులోని ప్రధాన నిందితుడి ఆచూకీ ఇంకా చిక్కలేదని అధికారులు అంటున్నారు. బెళ్లందూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన అధికారులు అక్రమంగా పేలుడు పదార్థాల కొనుగోలు, రవాణాపై ఆదారాలు సేకరిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే జరిగిన రామేశ్వరం కేఫ్ బాంబ్ పేలుడు కేసు ఇంకా కొలిక్కి రాలేదు. ఇలాంటి సమయంలోనే పాఠశాల ఆవరణం సమీపంలో పేలుడు పదార్థాలు లభ్యం కావడం ప్రజల్లో మరింత ఆందోళన పెంచుతోంది. సంఘటనపై హై అలర్ట్ అయిన బెంగళూరు పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన వైసీపీ ఎమ్మెల్యే ఆర్ధర్

ఏపీ అధికార పక్షం వైసీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే ఆ పార్టీని వీడిన పలువురు నేతలు విపక్షాల్లో చేరడం తెలిసిందే. తాజాగా, కర్నూలు జిల్లా నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్ధర్ కూడా వైసీపీకి గుడ్ బై చెప్పారు. ఆర్ధర్ ఇవాళ ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పిన షర్మిల పార్టీలోకి స్వాగతించారు. కాగా, ఈసారి ఎన్నికల్లో నందికొట్కూరు టికెట్ ను వైసీపీ దారా సుధీర్ కు కేటాయించింది. దాంతో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్ధర్ తీవ్ర నిరాశకు గురయ్యారు. ఇటీవల నందికొట్కూరు మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకంలో బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి కీలకపాత్ర పోషించారు. బైరెడ్డి ప్రతిపాదించిన వ్యక్తికే చైర్మన్ పదవి లభించింది. బైరెడ్డి వర్గానికి చెందినవారికి మార్కెట్ కమిటీ పాలకవర్గ పదవులు దక్కడంతో ఎమ్మెల్యే ఆర్ధర్ మనస్తాపానికి గురైనట్టు తెలుస్తోంది. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి గంగ్రెడ్డి ప్రతాపరెడ్డి పేరును ఆర్ధర్ ప్రతిపాదించగా నిరాశే ఎదురైంది. పైగా, జిల్లా ఇన్చార్జి మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తోనూ ఆర్ధర్ కు విభేదాలు ఉన్నాయని ప్రచారంలో ఉంది.

ప్రధాని మోదీపై ఈసీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ 'శక్తి' వ్యాఖ్యల్ని ప్రధాని నరేంద్రమోదీ వక్రీకరించారని, ఆయన వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘన కిందకే వస్తాయని కాంగ్రెస్ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. భారత్ న్యాయ్ యాత్రలో రాహుల్ గాంధీ 'శక్తి'పై చేసిన వ్యాఖ్యల ఉద్దేశ్యం వేరని... వాటిని ప్రధాని వేరే అర్థం వచ్చేలా జగిత్యాల సభలో చెప్పారని ఆరోపించారు. ఈ సభలో మోదీ చేసిన వ్యాఖ్యలకు గాను చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ప్రధాని వక్రీకరించారని ఆరోపించారు. రాహుల్ గాంధీపై ఉద్దేశ్యపూర్వకంగా అబద్ధపు ప్రచారం చేశారని మండిపడ్డారు. ప్రధాని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారన్నారు.

ప్రధాని మోదీ వచ్చి మాట్లాడినా వీళ్లకు హైప్ రాలేదు

ఈ నెల 17న చిలకలూరిపేటలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి నిర్వహించిన ప్రజాగళం సభపై ఏపీ మంత్రి అంబటి రాంబాబు విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రజాగళం సభతో ఏం సందేశం ఇచ్చారు? 2014లోనూ ఇదే కూటమి పోటీ చేసింది కదా... నాడు ప్రజలు పొరపాటున ఓటు వేస్తే గెలిచారు... అధికారంలోకి వచ్చి ఆగం చేశారు... రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేశారు అని అంబటి మండిపడ్డారు. ఆ తర్వాత విడిపోయారని, ఒకరినొకరు తిట్టుకున్నారని, ప్రధాని మోదీని చంద్రబాబు ఏమని తిట్టారో ప్రజలకు ఇంకా గుర్తుందని అన్నారు. నాడు కూటమి కుమ్ములాటలు చూసిన ప్రజలు మళ్లీ వీళ్లకు ఓటేసే పరిస్థితి లేదని అంబటి అభిప్రాయపడ్డారు. ఇటీవల మూడు పార్టీలు కలిసి నిర్వహించిన సభ ఘోరంగా విఫలమైందని అన్నారు. ముగ్గురూ కలిసి వచ్చినా జగన్ ను ఓడించడం అసాధ్యం, మీకు ఆ బలం లేదు అనే స్పష్టమైన సందేశాన్ని రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన సభ ప్రజాగళం సభ అని వివరించారు. ఆ సభకు ప్రధానమంత్రి వచ్చి మాట్లాడిన తర్వాత కూడా మీకు హైప్ రాలేదు అని పేర్కొన్నారు. ప్రజల హృదయాల్లో ఉన్న జగన్ ను ఏం చేయలేరని స్పష్టం చేశారు. ప్రజాగళం పేరు పెట్టుకుని నిర్వహించిన సభలో మైక్ కూడా మూగబోయిందని ఎద్దేవా చేశారు. మైక్ కూడా సరిచేసుకోలేని వారు రాష్ట్రాన్ని ఏ విధంగా పాలిస్తారని వ్యంగ్యం ప్రదర్శించారు. చంద్రబాబు ఎప్పుడూ అభ్రదతాభావంలో కొట్టుమిట్టాడుతుంటారని, పవన్ కల్యాణ్ తో సాధ్యం కాదని మోదీతో కలిశారని విమర్శించారు. తాడేపల్లిగూడెంలో నిర్వహించిన జెండా సభతో టీడీపీకి వాస్తవం బోధపడిందని, అందుకే కేంద్రంలో ఉన్న బీజేపీతో పొత్తు కోసం వెంపర్లాడారని వ్యాఖ్యానించారు. ఢిల్లీ వెళ్లి కేంద్రం పెద్దల కాళ్లు పట్టుకున్నారని అన్నారు.

ఈడీ రిమాండ్‌ను రద్దు చేయండి

- మొదటి పేజి తరువాయి

దాఖలు చేశారు. కవితను వెంటనే విడుదల చేయాలని ఆ పిటిషన్‌లో న్యాయవాది పేర్కొన్నారు. తన అరెస్ట్ విషయంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ను ఉల్లంఘించారని... చట్టవ్యరమైన ప్రక్రియను అనుసరించకుండా అరెస్ట్ చేశారని కవిత అందులో పేర్కొన్నారు. తన అరెస్ట్ చట్టబద్ధం కాదని, ఏకపక్షంగా... రాజ్యాంగవిరుద్ధంగా వ్యవహరించారని తెలిపారు. పీఎంఎల్ఏ సెక్షన్ 19 ప్రకారం మహిళల విషయంలో పాటించాల్సిన నిబంధనలు ఉల్లంఘించినట్లు తెలిపారు. అందుకే ఈడీ రిమాండ్‌ను రద్దు చేయాలని... ఈడీ కస్టడీ నుంచి విడుదల చేయాలని

ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. కవిత ఈడీ కస్టోడియల్ విచారణ నేడు మూడో రోజు ముగిసింది. ఈడీ కేంద్ర కార్యాలయంలోనే ఉన్న కవితను అధికారులు విచారించారు.

కవితను కలిసిన కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు సాయంత్రం తన సోదరి కవితను ఈడీ కార్యాలయంలో కలిశారు. ములాఖత్ సమయంలో సోదరితో మాట్లాడి వెళ్లిపోయారు.

2026 నాటికి భారత్ లో బుల్లెట్ రైలు పరుగులు

- మొదటి పేజి తరువాయి

దీనిపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. 2026 నాటికి భారత్ లో తొలి బుల్లెట్ రైలు పరుగులు తీయనుందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పలు దేశాల్లో బుల్లెట్ రైలు కోసం 500 కిలోమీటర్ల మేర ప్రత్యేక ట్రాక్ ను నిర్మించడానికి 20 ఏళ్లు పట్టిందని, భారత్ ఈ ట్రాక్ ను 8 నుంచి 10 ఏళ్లలోనే పూర్తి చేయనుందని తెలిపారు. మొదటి బుల్లెట్ రైలు సూరత్ నుంచి బిలిమోరా మధ్య నడుస్తుందని వివరించారు. భారత్ లో మొదటి బుల్లెట్ రైలు కారిడార్ ను 508.17 కి.మీ మేర నిర్మిస్తున్నామని, దీని ద్వారా అహ్మదాబాద్ నుంచి ముంబయికి కేవలం 2 గంటల 58 నిమిషాల్లో చేరుకోవచ్చని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. బుల్లెట్ రైళ్లు గరిష్ఠంగా గంటకు 320 కి.మీ వేగంతో దూసుకెళతాయి. ప్రస్తుతం భారత్ లో వేగవంతమైన రైలు వందేభారత్. ఇది గరిష్ఠంగా గంటకు 180 కి.మీ వేగంతో పయనిస్తుంది.

ఎస్సీ 57 ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి...

- బందెల విష్ణు మాదాసి కురువ

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 19 :కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ 57 ఉప కులాలకు కార్పొరేషన్ ఏర్పాటులో స్పష్టత ఇవ్వాలని ఎస్సీ 57 ఉపకులాల పోరాట సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు బందెల విష్ణు మాదాసి కురువ డిమాండ్ చేశారు.గత ఎన్నికల్లో చేవెళ్ల డిక్లరేషన్ లో మాదిగలకు ఒక కార్పొరేషన్ మాలలకు ఒక కార్పొరేషన్

మిగతా ఎస్సీ 57 ఉపకులాలకు ఒక కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏర్పాటు చేస్తామని మల్లికార్జున ఖర్గే సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ప్రకటించారని గుర్తు చేశారు.ఇప్పుడు ప్రకటించిన ఉమ్మడి కార్పొరేషన్ వల్ల దళితులలోని 57 ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఉప కులాలు కనుమరుగు అయ్యేపరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.కావున తక్షణమే దళితులలో భాగమైన 57 ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

లేనియెడల వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఉప కులాలు తగిన బుద్ధి చెబుతాయని హెచ్చరించార.ఈ సమావేశంలో ఎస్సీ 57 ఉపకులాల జిల్లా నాయకులు బెదరకోట దుర్గేశ్వర్ మోచి నియోజకవర్గ నాయకులు చంద్రగిరి లింగం మోచి ఆసిసేరి సరి అశోక్ మోచి బెదిరకోటి రమేష్ మోచి దర్శనం శ్రీనివాస్ మాస్టిన్ పిల్లుట్ల కుమార్ చిందు తదితరులు పాల్గొన్నారు..

మంత్రి జూపల్లి నాయకత్వమే కొల్లాపూర్ కు శ్రీరామ రక్ష

- బీఆర్ఎస్ నుంచి ఎంపీటిసి లు, కౌన్సిలర్ లు మంత్రి జూపల్లి సమక్షంలో చేరిక

సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: పాన్ గల్ మండలంలోని కేతేపల్లి,శాఖపూర్,చింతకుంట, దావాజి పల్లి మరియు కదిరేపాడు గ్రామాల ఎంపీటీసీ లు శ్యామల, సుబ్బయ్య యాదవ్,రమాదేవి,లక్ష్మీ నాయక్ మరియు నాగమ్మ లు మంగళవారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు అదే విధంగా కొల్లాపూర్ మున్సిపాలిటీ కి చెందిన 12,14 మరియు 18 వ వార్డ్ ల మహిళ కౌన్సిలర్ లు హైమవతి ఏళ్లగౌడ్,చిట్టెమ్మ రవి మరియు అలివెలమ్మ కర్నె వాసు కూడా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి అధికారికంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి జూపల్లి నాయకత్వమే కొల్లాపూర్ ప్రజలకు శ్రీరామ రక్ష అని,మంత్రి జూపల్లి కొల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారు అని వారు కొనియాడారు జూపల్లి నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటమని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పాన్ గల్ మండల,కొల్లాపూర్ మున్సిపాలిటీ ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాటాలకు సిద్ధం కావాలి..

ఎండి జహంగీర్ (సిపిఎం జిల్లా కార్యదర్శి)

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 19 :వీర తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించి దల నాయకురాలుగా భూమి బుక్తి వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన వీరనారిగా మల్లు స్వరాజ్యం నిలిచారని వారి స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాటాలకు సిద్ధం కావాలని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు.మల్లు స్వరాజ్యం చిన్న వయసులోనే పేద ప్రజల వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రజాకారులపై తుపాకీ చేత పట్టి తిరుగుబాటు చేసిన గొప్ప వీరనారి అని మతోన్మాద బిజెపి చరిత్రను వక్రీకరించి నిజమైన రజాకార పోరాటాన్ని కనుమరుగు చేసి కాషాయం ముసుగులో మతోన్మాదాన్ని చొప్పించాలని చూస్తున్నారని వారన్నారు.పదేళ్ల కాలంలో ప్రజా ప్రయోజనకర పథకాలను పక్కకు పెట్టి మతోన్మాదం ముసుగులో దేశాన్ని ముంచాలనే ప్రయత్నం బిజెపి చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వీర తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు లేకుండా కమ్యూనిస్టుల పాత్ర లేకుండా పోరాటం లేదు అని నాటి పోరాటాన్ని హిందుత్వ మతోన్మాదులు వక్రీకరించి తప్పుడు సందేశాలతో యువతను పాడు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించి దేశ సమైక్యతను సెక్యులరిజాన్ని కాపాడాలని వారు కోరారు. వీరితోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, ప్రజా సంఘాల నాయకులు వనం రాజు,లావుడియ రాజు, ఎండి సలీం, వడ్డబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కొత్త గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్

సికే న్యూస్ (సంపత్) మార్చ్ 19 :తెలంగాణ గవర్నర్ పదవికి తమిళిసై సౌందర రాజన్ సోమవారం రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వెళ్లాలనే ఆమె రాజీనామా చేసినట్లు వార్తలొచ్చాయి.లోక్ సభ ఎన్నికల్లో పోటీచేసేందుకే తమిళిసై తెలంగాణ గవర్నర్, పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో తెలంగాణకు కొత్త గవర్నర్ నియమితులయ్యారు.తమిళిసై సౌందర రాజన్ రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. రాష్ట్రానికి కొత్త గవర్నర్ ను నియమించారు. ఝార?ండ్ గవర్నర్ గా ఉన్న సీపీ రాధాకృష్ణన్ కు తెలంగాణ గవర్నర్ గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ గా అదనపు బాధ్యతలు అప్పగించారు.సీపీ రాధాకృష్ణన్ 2023లో ఝార?ండ్ 10వ గవర్నర్ గా బాధ్యతలు చేపట్టారు.బీజేపీలో ఉన్న ఆయన రెండు సార్లు కోయంబత్తూర్ నుంచి లోక్ సభకు ఎన్నికయ్యారు. 1998 కోయంబత్తూర్ బాంబు దాడుల తర్వాత, 1999 సాధారణ ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు. 2004, 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లోనూ కోయంబత్తూర్ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు.గతేడాది ఝార?ండ్ గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించారు. 2016 నుంచి 2019 వరకూ ఆల్ ఇండియా కాయిర్ బోర్డుకు ఛైర్మన్ గా పనిచేశారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తున్న మతోన్మాదులు.

- ప్రజా వర్గ పోరాటాలను ముందుకు తీసుకుపోవడమే కామ్రేడ్ మల్లు స్వరాజ్యం కు మనం ఇచ్చే ఘన నివాళి.
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 19,ప్రజా వర్గ పోరాటాలను ముందుకు తీసుకుపోవడమే అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం కు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మహిళా ఉద్యమ నేత కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి కార్యక్రమం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన కామ్రేడ్ చంద్రరావు భవన్ నందు జరిగింది. ముందుగా మల్లు స్వరాజ్యం చిత్రపటానికి మచ్చ వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వ్యక్తి చాకిరి విముక్తి కోసం, సామాజిక న్యాయ సాధన కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో వీరోచితంగా పోరాడిన అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని అన్నారు. నాటి నైజాం నవాబు దుర్మార్గపు పరిపాలన కు వ్యతిరేకంగా, పటేల్, పట్వారిలు జమీందారులు జాకీర్దారులు భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా సంఘం పెట్టి, ఎర్రజెండా చేతపట్టి భూస్వాములను, నైజాం రజాకారులను తరిమి కొట్టిన వీర వనిత విప్లవ ధ్రువతార కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని అన్నారు. నిజాం సంస్థానంలో కనీస పౌర హక్కులు విద్య, వైద్య అవకాశాలు శూన్యం, రైతుల మీద మోయలేని పన్నుల భారం, మధ్యయు గాలనాటి ఫ్యూడల్ అణచివేత, అనంత పులి ధాన్యం వసూళ్లు, రాచరిక రాజ్యం దురాగతాలు, దుర్మార్గాలు సాంఘిక దోపిడీ, ఆర్థిక దోపిడీ, ప్రజల ప్రాణ రక్షణ దుర్మార్గపు పరిపాలన కు వ్యతిరేకంగా నాడు సాగిన తెలంగాణ రైతాంగ పోరాటం లో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ది కీలక పాత్ర పోషించారని అన్నారు. సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణలో 3000 గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని, 4000 మంది కమ్యూనిస్టు లు, ప్రజలు వీర మరణం పొందారని, పది లక్షల ఎకరాలు భూములు పేదలకు పంపిణీ చేయ బడ్డాయని భూస్వాముల భూములు గడీలు ప్రజల స్వాధీన మైనవని అన్నారు. అటువంటి మహోన్నత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నేడు మతోన్మాదులు వక్ర భాష్యాలు చెబుతున్నారని, వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పులిమి చరిత్రను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. వాస్తవ వాస్తవాలు తెలంగాణ ప్రజలకు తెలుసునని అన్నారు. రానున్న కాలంలో ప్రజా వర్గ పోరాటాలు విస్తృతంగా నిర్వహించడమే అమర జీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం కు మనవిచ్చే ఘన నివాళి అని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి కే బ్రహ్మాచారి పార్టీ సీనియర్ నాయకులు జివిఎస్ శంకర్రావు, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, నాదెళ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు ఎన్ నాగరాజు, శాఖ కార్యదర్శి జి నాగలక్ష్మి, మురళీకృష్ణ, ముత్తయ్య, రాయల రాములు తదితరులు పాల్గొన్నారు.

కవిత అరెస్టు ఒక నాటకం

- బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ తాజామాజీ సర్పంచ్
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్

సి కే న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 09 ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు ఓ పెద్ద నాటకమని.సర్పంచ్ స్వర్ణలత%ద% కాంగ్రెస్ జిల్లా నాయకులు భాగ్యరాజ్ అన్నారు. భాగ్యరాజ్ మాట్లాడుతూ తండ్రిగా కేసీఆర్ ఇంకా ఇప్పటివరకు రియాక్ట్ కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు మరియు ప్రధాని మోదీ సైతం దీనిపై స్పందించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. కెసిఆర్ మోదీ మౌనం వెనుక సంగతి రెండు పార్టీలు ఒకటే నని తెలుసుపోయిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఇద్దరు కలిసి చీఫ్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. దీనిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని రానున్న పార్లమెంట్ రెండు పార్టీలకు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్తానన్నారు. తెలంగాణలో మా సీఎం రేవంత్ రెడ్డి మరియు భట్టి విక్రమార్క సారథ్యంలో 17 పార్లమెంట్ స్థానాలకు17 కాంగ్రెస్ పార్టీ గెలుపొందిస్తాయని ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

పేద విద్యార్థికి సైకిల్ వితరణ.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. కందుకూరు గ్రామానికి చెందిన గొర్ల ప్రతాప రెడ్డి పకార్థం వారి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి,అల్లుడు సతీశ్ రెడ్డి సాఫ్ట్ వేర్ ఇంజినీర్ బెల్జియం సౌజన్యంతో

కందుకూరు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న తల్లిదండ్రులు లేని పేద విద్యార్థిని కోటమర్తి రిషిత కు 7,200/- విలువైన సైకిల్ వితరణ గావించారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు బొంతు శ్రీనివాస రావు మాట్లాడుతూ దాతల సహకారాన్ని ఉపయోగించుకుని ఉన్నత చదువులు చదవాలని కోరారు.

దాతలు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ

ప్రతి సంవత్సరం పేద,మెరిట్ విద్యార్థి కి వారి తండ్రి గారి పకార్థం మార్చి 19 న బహుమతి అందజేస్తామని తెలియజేశారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఆర్పిఎఫ్ 85వ వార్షికోత్సవ సందర్భంగా రక్తదానం చేసిన 212 బెటాలియన్ జవాన్లు.

DONATION CAMP
DONATE BLOOD SAVE LIFE
SPECIAL THANKS TO :
Dr. Ramakrishna. M.S,
AREA HOSPITAL, BHADRACHALAM
By : 212 BN

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 19,భద్రాచలం : ఎటపాక 212 సిఆర్పిఎఫ్ బెటాలియన్ తన క్యాంపస్‌లో సిఆర్పిఎఫ్ 85వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. సిఆర్పిఎఫ్ యొక్క అమరవీరులకు అధికారులు మరియు విశ్రాంతి దళాలు నివాళులు అర్పించడంతో కార్యక్రమం ప్రారంభమైంది, తర్వాత క్వార్టర్ గార్డ్‌లో కమాండెంట్ 212 గౌరవ వందనం స్వీకరించారు అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ సిఆర్పిఎఫ్ వార్షికోత్సవ ప్రాముఖ్యత గురించి దళాలకు వివరించారు.ఈ కార్యక్రమానికి అనుబంధంగా భద్రాచలం సివిల్ హాస్పిటల్ సహకారం తో యూనిట్ రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. అధికారులతో సహా దాదాపు 25 మంది సైనికులు రక్తదానం చేశారు. భారీ సంఖ్యలో జవాన్లు పాల్గొనడం తో యూనిట్ స్పోర్ట్స్ ఈవెంట్‌ను నిర్వహించడంతో కార్యక్రమం ముగిసింది. అనంతరం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం, వివిధ సైనికులు తమ ప్రతిభను కనబరుస్తూ అద్భుతంగా ప్రదర్శించి, ఈ అద్భుతమైన రోజును గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా, ఎస్ హెచ్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ్, సి ఓ. దినేష్ కుమార్, 2%×%/ సి అన్ని సబార్డినేట్ అధికారులు మరియు సైనికులతో ఎం ఓ డాక్టర్ మల్లేశ్వర్ రావు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు అందరి బాధ్యత.....నాబార్డ్

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 19:యాదగిరిగుట్ట మండలం చోల్లేరు గ్రామంలో మంగళవారం నాడు అజీవా రైతు ఉత్పత్తిదారుల మహిళా సంఘ సభ్యులకు శిక్షణ కార్యక్రమం జరిగింది.ప్రొఫెసర్ జయశంకర్ కృవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త ప్రొఫెసర్ మధుబాబు మరియు వారి బృందం నాబార్డు తెలంగాణ వారు సౌజన్యంతో 10 రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లోని 500 మంది రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులు,భూసార పరీక్షల ఆవశ్యకత,భూసార సంరక్షణ,రైతు ఉత్పత్తిదారుల సంఘాలను మార్కెట్లో అనుసంధానం వంటి అనేక అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందుల్లో భాగంగా అజీవ రైతు ఉత్పత్తిదారుల సంఘానికి శిక్షణా కార్యక్రమం లో అనేక అంశాలపై శిక్షణఇచ్చారు.అంతే కాకుండా రైతు మహిళలకు భూసారపరీక్షలు చేయు విధానాన్ని యంత్రం ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ మధుబాబు, సంఘాల బలోపేతం,వ్యవసాయ మెలుకువలు,పెట్టుబడి తగ్గించి అధికా లాభాలు రావడానికి కావలసిన యాజమాన్య పద్ధతులు వివరించారు.ఈ సందర్భంగా కేవలం 40 నిమిషాల

సమయంలోనే ప్రధాన పోషకాలతో పాటు 11 సూక్ష్మ ధాతుకుల లభ్యతను పరీక్షించే భూసార యంత్రాన్ని నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి వినయ్ కుమార్ ఆవిష్కరించి ఆజీవా ఎఫ్ పి ఓ కు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ వినయ్ కుమార్ మాట్లాడుతూ సంఘాల అభివృద్ధికి నాబార్డ్ అనేక కేయక్రమాలు అమలు చేస్తుందని తెలియజేశారు.ఇందులో పాలవుత్పత్తి మరియు పాల ఉత్పత్తుల తయారీకి కావలసిన కార్యక్రమాలు రూపొందించామన్నారు.వ్యవసాయ శాస్త్రవేత్తలు

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం
రాజేంద్రనగర్, హైదరాబాద్ - 30
NABARD

రైతు ముంగిటకు వచ్చి అమలు చేసే ఈ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐఐఆర్ సీనియర్ శాస్త్రవేత్త డా.మంగళ్దీప్ టూటీ వివిధ వరీ రకాలు,వాటి విశిష్టతలు ,పంటలఅధిక దిగుబడికి మెలు కువలు మొదలైన అంశాలను వివరించారు. కూరగాయల సాగులో మెళుకువలు,రకాలు,యాజమాన్య పద్ధతులపై డా.చైతన్య వివరించారు.రైతు మహిళా సభ్యుల సందేహాలకు సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమం పీస్ సంస్థ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ నిమ్మయ్య, అజీవ డైరెక్టర్లు అరుణ,స్వరూప, మౌనిక, అనురాధ మరియు 60 మంది మహిళా రైతులు పాల్గొన్నారు.

బందూకు చేతపట్టి నైజాం ను గడగడలాడించిన వీరవనిత మల్లు స్వరాజ్యం.

- సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తిని కొనసాగించడమే ఆమెకు నిజమైన నివాళి.
- సాయుధ రైతాంగ పోరాటంతో సంబంధం లేని బిజెపి, ఆర్ఎస్ఎస్ మహత్తర పోరాట చరిత్రను వక్రీకరిస్తున్నాయి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 19,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి, భుక్తి, విముక్తి కావాలని,బానిసత్వం, వెట్టిచాకిరి పోవాలని పోరాడిన మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి కార్యక్రమం కొత్తగూడెం స్థానిక సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆయన మాట్లాడుతూ పదేళ్ల వయసులోనే మాక్సిం గోర్కి నవల 'అమ్మ'ను చదివి స్ఫూర్తి పొంది కమ్యూనిస్టు పార్టీలో చేరారనీ, మల్లు స్వరాజ్యం నిజాం కాలంలో వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటంలో పాల్గొన్నారనీ, వ్యవసాయ భూములను తమ గుప్పిట్లో పెట్టుకుని నిజాం రాజు, ఆయనకు సహకరించే దేశముఖ్‌లు రైతుల మీద దౌర్జన్యాలకు పాల్పడుతూ, వారి శ్రమను దోచుకుంటుంటే చూసి సహించలేక 13 ఏళ్ల వయసులోనే మల్లు స్వరాజ్యం కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో సాయుధ పోరాటం లోకి దిగారనీ, తెలంగాణలోని పల్లెపల్లెకు తిరిగి నిజాం అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచారనీ, నైజాం పోలీసులు, భూస్వాముల ప్రైవేటు సైన్యాలను హడలెత్తించేలా గెరిల్లా పోరాటంలో పాల్గొన్నారనీ, తుపాకులు చేతబట్టుకుని అజ్ఞాతంలో ఉంటూ పోరాటం సాగించిన ధీర వనిత అనీ, తనలాంటి ఎందరో మహిళలకు ఈ పోరాటంలో శిక్షణ ఇచ్చారనీ, అప్పట్లో ఆమెను పట్టిస్తే రూ.10 వేల నజరానాను నిజాం ప్రభుత్వం ప్రకటించిందనీ,

పాటలు కైగట్టి ప్రజలను చైతన్యవంతులను చేయడం, భూస్వాముల గడీలపై దాడులు చేయడం, ధాన్యాన్ని పేదలకు పంచడం, గ్రామాలను విముక్తి చేసి, భూములను రైతులకు పంచి ఇవ్వడం లాంటి కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారనీ. రైతులను, మహిళలను, గిరిజనులను ఏకం చేసి గెరిల్లా పోరాటం చేశారనీ, ఆమె బాణీ కట్టిన 'ఉయ్యాలో ఉయ్యాలా' పాట ఉద్యమాన్ని ఉగ్రరూతలూగించిందనీ అన్నారు.

సాంస్కృతిక రంగంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ విషం ప్రచారం ఖండించండి.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో సంబంధం లేని బిజెపి,ఆర్ఎస్ఎస్ సాంస్కృతిక రంగంలో విష ప్రచారం చేస్తున్నాయనీ, విద్యార్థులకు ఉచితంగా రజాకార్ షో చూపించాలంటూ వారి మెదళ్ళలో విషబీజాలు నాటేందుకు ప్రయత్నిస్తున్నారనీ, పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో విద్వేషాలు రెచ్చగొట్టి తెలంగాణలో లబ్ధి పొందాలని రజాకార్ సినిమాను తీసుకొచ్చారనీ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అంటే రెండు మతాల మధ్య ఘర్షణగా, సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీస్ చర్య ఆపరేషన్ పోలో తోనే నిజాం సంస్థానం భారతదేశంలో విలీనం అయినట్లుగా చూపించారనీ ఇది చరిత్రను వక్రీకరించడమే అనీ అన్నారు, 4000 వేల మంది కమ్యూనిస్ట్ ల ప్రాణ త్యాగాలు, 12 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర, 3000 గ్రామాలను గ్రామ స్వరాజ్యాలుగా మార్చిన మహత్తర చరిత్రను బిజెపి అపహాస్యం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు మంద నరసింహారావు , సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం జ్యోతి,లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, భూక్యా రమేష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వీరన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ లక్ష్మీ, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు విజయగిరి శ్రీనివాస్, వై వెంకటేశ్వర్లు కొత్తగూడెం పట్టణ నాయకులు నందిపాటి రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ పీజీ సెంటర్ లో సంఘసంక్షేమ దినోత్సవం

- కొల్లాపూర్ పీజీ సెంటర్ ప్రిన్సిపల్ మార్కు పొలోనియస్

సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:సంఘ సంక్షేమానికి కృషి చేసిన మహనీయులే ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోతారని వారిని ఆదర్శంగా తీసుకొని అందరం సంఘ సేవ చేయాలని పాలమూరు యూనివర్సిటీ కొల్లాపూర్ పీజీ సెంటర్ ప్రిన్సిపల్ మార్కు పోలోనియస్ అన్నారు కొల్లాపూర్ లోని పీజీ సెంటర్లో సంఘ సంక్షేమ శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో సంఘసంక్షేమ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంఘసంక్షేమ శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ వెంకటేశం మాట్లాడుతూ పీడిత ప్రజల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన ధ్యేయం కావాలని ఆయన అన్నారు సంఘ సంక్షేమ శాఖ అధ్యాపకులు దేవరాజు అధ్యాపకుల చేత మరియు విద్యార్థులచే అందరూ సంక్షేమానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిలు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి భావి భారతాన్ని నిర్మించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

దేశ భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ బొమ్మర బోయిన కేశవులు
- డబ్బు మద్యానికి అమ్ముడుపోవద్దు
- నువ్వు వేసే ఓటు దేశ భవిష్యత్తును నిర్దేశిస్తుంది
- డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 19:దేశ భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని

భారతదేశ అభివృద్ధి ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికలు కీలకమని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం కోదాడ లోని త్రివేణి డిగ్రీ కాలేజ్ లో సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేశవులు మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలు కీలకమని దేశ భవిష్యత్తు ను నిర్దేశించే ఎన్నికలలో ఓటు హక్కు వున్న ప్రతి పౌరుడు ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ధనిక, పేద, అడ, మగా అన్న బేధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన అందరికీ ఓటు హక్కు కల్పించారని చెప్పారు. ఓటును అమ్ముకోకుండా నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని సూచించారు. నా ఒక్క ఓటు తో ఏమవుతుంది అన్న అభిప్రాయం వున్న వాళ్ళు తమ మనసు నుంచి దానిని తొలగించుకోవాలని సూచించారు. బిందు బిందువు సింధు వైనట్లు నువ్వు వేసే ప్రతి ఓటు దేశ భవిష్యత్తు ను నిర్దేశిస్తుందనీ చెప్పారు. ఈ సారి జరిగే ఎన్నికలలో యువత కీలకంగా వ్యవహరించాలన్నారు. మీరు ఓటు వేయడంతో పాటు మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిసర ప్రాంత వాసులు పోటీ చేసే అభ్యర్థుల్లో నచ్చిన అభ్యర్థికి ఓటు వేసేలా ప్రోత్సహించాలని సూచించారు. ఒకవేళ అభ్యర్థులు ఎవరు నచ్చని పక్షంలో నోటా కు ఓటు వేయాలని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో ఓటును ఓటు హక్కును వినియోగించకుండా ఉండ వద్దని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో నాయకులు ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు కుటిల యత్నాలు చేస్తారని ఆ ఉచ్చులో పడవద్దని చెప్పారు. డబ్బులు, మద్యం, ఇతర వస్తువులు పంపిణీ చేస్తూ ప్రలోభ పెట్టే వారిని సీ- విజిల్ యాప్ లో పిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా సీ- విజిల్ యాప్ పనితీరు, దానిని డౌన్లోడ్ చేసుకుని వినియోగించే విధానాన్ని వివరించారు.

ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కన్వినర్ మరియు అడ్వకేట్ కన్నెబోయిన ఉషారాణి వాగ్దేవి విద్య సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి నల్లగొండ కోఆర్డినేటర్ సిరికొండ శ్రీనివాస్ కోదాడ టౌన్ ఎస్సై రంజిత్ రెడ్డి జనవిజ్ఞాన వేదిక చందా శ్రీనివాస్ రామ రమేష్ మేకల శ్రీహరి కళాశాల సిబ్బంది మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు పరిష్కరించాలి

- అక్రమ కార్యకలాపాలు, ఓపెన్ డ్రింకింగ్, జూదం ను అరికట్టాలి
- అనుమతి పత్రాలు లేకున్నా, మద్యం మత్తులో, నిర్లక్ష్యంతో డ్రైవింగ్ చేస్తే వాహనాలు సీజ్ చేయాలి
- ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 19

జిల్లాలో పెండింగ్ కేసులు పరిష్కరించాలని అక్రమ కార్యకలాపాలు ఓపెన్ డ్రింకింగ్ జూదమును అరికట్టాలని అనుమతి పత్రాలు లేకున్నా మద్యం మత్తులో నిర్లక్ష్యంతో డ్రైవింగ్ చేస్తే వాహనాలు సీజ్ చేయాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ సూర్యాపేట సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా పెండింగ్ కేసులు, ఎన్ఫోర్స్మెంట్, తనిఖీలు, డయల్ 100 పిర్యాదులపై స్పందన, నిఘా నేత్ర ఏర్పాటు, దొంగతనం కేసులు రికవరీ, రోడ్డు భద్రత చర్యలు మొదలగు అంశాలపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు.

ఈ సంధ్భంగా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ మాట్లాడుతూ పెండింగ్ కేసులు పరిశీలించాలని, కోర్టు సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని తెలిపినారు.

డయల్ 100, పిర్యాదుల పై స్పందన వేగంగా ఉండాలని బ్లూ కొట్స్ సిబ్బంది విధులు సమర్ధంగా నిర్వహించాలని కోరారు. రోడ్డు భద్రత విషయంలో నిత్యం తనిఖీలు చేస్తూ ఎన్ఫోర్స్మెంట్ కటినంగా నిర్వహించాలని మద్యం మత్తులో, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే జరిమానాతో పాటుగా వాహనాలు సైతం సీజ్ చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంతో పాటుగా ఇతర ప్రధాన పట్టణ కేంద్రాల్లో ట్రాఫిక్ నియంత్రణ, రెగ్యులేషన్ చేయాలని అన్నారు, రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం సంభందిత అధికారులతో సమన్వయంగా పని చేస్తూ ప్రమాదాలకు గల కారణాలకు నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓపెన్ డ్రింకింగ్, అక్రమ రవాణా, అక్రమ కార్యకలాపాల పై, గంజాయి రవాణా, వినియోగం పై చట్టపరమైన చర్యలు తీసుకుని వాటిని నివారించడం కోసం అనుక్షణం కృషి చేయాలని అన్నారు. సిబ్బంది టీమ్ వర్క్ చేస్తూ, ప్రజలతో మంచి సంభందాలు కలిగి లక్ష్యం కోసం పని చేయాలని కోరినారు.

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పటిష్ఠంగా ఎన్నికల నియమావళి అమలు చేయాలని, సిబ్బంది అందరూ బాగా పని చేయాలని అన్నారు. ఎన్నికల సంబంధ కేసుల్లో ఉన్న వారిపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశం నందు సూర్యాపేట సబ్ డివిజన్ డి.ఎస్.పి రవి, డిసిఆర్బి డి.ఎస్.పి మట్టయ్య, సీఐ లు రాజశేఖర్, సురేందర్ రెడ్డి, శ్రీను, రఘువీర్ రెడ్డి, డిస్టిక్ క్రైమ్ బ్రాంచ్, ఐటి కోర్ ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర సమాచార హక్కు సమితి కన్వీనర్ ఉషారాణి జన్మదిన వేడుకలు

- ఉషారాణి ఉన్నత పదవులు అధిరోహించాలి
- జాతీయ చైర్మన్ బొమ్మర బోయిన కేశవులు

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 19 : సమాచార హక్కు పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కన్వనర్ ఉషారాణి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. సూర్యాపేట జిల్లా కోదాడ లోని త్రివేణి డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ ఛైర్మెన్ డా బొమ్మర బోయిన కేశవులు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కన్వినర్ మరియు అడ్వైక్ కన్నెబోయిన ఉషారాణి వాగ్దేవి విద్య సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి నల్లగొండ కోఆర్డినేటర్ సిరికొండ శ్రీనివాస్ కోదాడ టౌన్ ఎస్సై రంజితరెడ్డి జనవిజ్ఞాన వేదిక చందా శ్రీనివాస్ రామ రమేష్ మేకల శ్రీహరి కళాశాల సిబ్బంది మరియు విద్యార్థి విద్యార్థులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీల్లో సింగరేణి విజయ పతాక ఎగురవేయాలి.

- ఎస్ ఓ టు జిఎం వీసం కృష్ణయ్య.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 19,మణుగూరు ఏరియాలో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో అన్నీ ఏరియాల సింగరేణి ఉద్యోగ క్రీడాకారులకు 6 రోజుల కబడ్డీ శిక్షణా శిబిరం సోమవారం పివి కాలనీ భద్రాద్రి స్టేడియం నందు అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మణుగూరు ఏరియా ఎస్ఓటు జిఎం వీసం కృష్ణయ్య శిక్షణ కోసం విచ్చేసిన 18 మంది ఉద్యోగ క్రీడా కారులతో జరిగిన పరిచయ కార్యక్రమం అనంతరం ప్రసంగిస్తూ... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృడత్వాన్ని కలిగిస్తాయి. అంతే కాదు క్రీడల్లో అత్యంత ప్రతిభను చూపే క్రీడాకారులకు రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎనలేని గుర్తింపును, గౌరవాన్ని తెచ్చిపెడుతాయి. ఆ స్థాయిలో పేరు తెచ్చుకోవాలంటే సరియైన శిక్షణ, నిరంతర సాధన ఎంతో అవసరం. పోటీలలో మనల్ని మనం ఎక్కువగా ఊహించుకోవడం, ఎదుటి జట్టును తక్కువగా అంచన వెయ్యటం కోరి అపజయాన్ని ఆహ్వానించడమే అవుతుంది. కాబట్టి క్రీడా మెళకువలు ఆకళింపు చేసుకొని సమయస్ఫూర్తితో ఆడితే తప్పక విజయం సిద్ధిస్తుంది. కాబట్టి, మణుగూరు ఏరియాలో అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో ఉద్యోగ క్రీడాకారులకు ఇస్తున్న కబడ్డీ శిక్షణను సద్వినియోగపర్చు కొని మార్చి 29 నుండి మార్చి 31 వరకు ఎస్సీఎల్, సింగరోలి లో నిర్వహించ బడునున్న కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి సింగరేణి విజయ పతాకాన్ని ఎగురవేయాలని సూచించారు.

అనంతరం ఈ కార్యక్రమ సభాధ్యక్షులు డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్ మాట్లాడుతూ.. మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం నందు అనేక రీజినల్ కంపెనీ లెవెల్, కోల్ ఇండియా లెవెల్ పోటీలు విజయవంతంగా నిర్వహించ బడి మణుగూరు ఏరియాకు ఎంతో గుర్తింపు దక్కింది. ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఆదేశం మేరకు క్రీడా కారులకు అన్నీ రకాల సౌకర్యాలు ఏర్పాటు చెయ్యడంతో పాటు చక్కని శిక్షణ కూడా ఇవ్వటం జరుగుతుంది కాబట్టి అన్నీ ఏరియాల సింగరేణి ఉద్యోగ క్రీడాకారులు క్రీడల్లో సమిష్టిగా, సమయ స్ఫూర్తిగా ఆడి విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఏజిఎం (సివిల్) వెంకటేశ్వర్లు, ఏఐటియూసి యూనియన్ నాయకులు రాంనర్సయ్య , అస్సిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్ వైజర్ జాన్ వెస్లీ, కబడ్డీ శిక్షకుడు మురుగన్, హైదరాబాద్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఆర్ శ్రీనివాస్ మరియు ఇతర ఏరియా ఉద్యోగ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు

వలిగొండ.మండల. కేంద్రంలో సర్వసభ్య సమావేశం.

సికే న్యూస్. వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజ్ మార్చ్ 19.

మండల సర్వసభ్య సమావేశం
మండల ప్రజా పరిషత్ - వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించినారు.

ఈ సమావేశంలో తుర్కపల్లి ఎంపీటీసీ తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ. ఎంపీటీసీ పరిధిలోని విషయాలపై ఆరోపణలు చేసినారు. అభివృద్ధి పనుల కార్యక్రమాలు గురించి. ఏఈ. సుగుణాకరు.మాకు ఎలాంటి ఇంటిమేషన్ చెప్పటం లేదని.

ఆయన వలన అభివృద్ధి పనుల విషయంలో మాకు కొన్ని విషయాలు తెలపటంలో ఏఈ సుగుణాకరు విఫలమైనారు. ఆయన వలన ఎంపీటీసీ పరిధిలోని పనులు కుంటూ పడుతున్నాయి.పై అధికారులు ప్రజాప్రతినిధులు ఈ విషయంపై చర్య తీసుకోవాలని మాట్లాడినారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో. ఎండిఓ. వైస్ ఎంపీపీ. మండల అధికారులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలపై స్పందించండి ఎమ్మెల్యేకు సిఐటియు వినతి పత్రం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 19,
తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేల స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ సిఐటియు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావుకి వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నుంచి ఆరు నెలలకు పైగా వేతనాలు బకాయి ఉన్నాయని బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వినతి పత్రంలో సిఐటియు పేర్కొన్నది ఎన్నికల ముందు పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని వేతనాలు పెంచుతామని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఆ దిశగా నిర్దిష్టమైన చర్యలను చేపట్టాలని అందుకు రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు అందరూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాసి ఒత్తిడి చేయాలని సిఐటియు ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేసింది కనీస వేతనం 26,000/- ఇవ్వాలని ప్రతి నెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలని ప్రతి కార్మికుడికి పది లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సిఐటియు డిమాండ్ చేసింది సిఐటియు సమర్పించిన వింత పత్రంపై ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కి లేఖ రాస్తానని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయ్ బాలు, చెన్నకేశవులు రాయల రాములు తదితర నాయకులు పాల్గొన్నారు

రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవంలి ఘనంగా

సీ కే న్యూస్. చెగుంట ప్రతినిధి:మెదక్ జిల్లా చేగుంట మండల%శీ% మక్కారాజ్ పేట్ లో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సుధాకర్ గాడ్ ఆధ్వర్యంలో ఘనంగా కళ్యాణోత్సవం నిర్వహించారు, మరియు ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు, ఈ అమ్మవారి కల్యాణోత్సవం సందర్భంగా అమ్మవారికి ఆలయ అధ్యక్షులు సుధాకర్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు, అమ్మవారిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు, మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్ అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, వారిని ఆలయ కమిట్ సభ్యులు శాలువాతో సన్మానం చేయడం జరిగింది

ప్రాణాపాయంగా మారిన బ్రిడ్జి .

బ్రిడ్జి నుంచి తమ్మిలేరు వాగులోకి దూసుకుపోయిన డీసీఎం వాహనం.

సికె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్ .మంగళవారం తెల్లారి జామున పట్టణ చివర గల తమ్మిలేరు వాగు పై ఉన్న పెద్దవంతెన పైనుంచి డీసీఎం వాహనం అదుపుతప్పి తమ్మిలేరులో పడిపోయిన ఘటన చోటు చేసుకున్నది. ఈ వంతెన పురాతనమైనందున , దీనిపై గల రోడ్డు ఎక్కువగా గుంతలు పడి వంతెన బలహీన పడుట వలన ఈ బ్రిడ్జిపై అత్యంత ఘోరంగా ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని కొన్ని వందల మంది ప్రాణాలు కోల్పోతున్నారు అని ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు.

ఈ వంతెనకు మార్చి కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రజలు పట్టణవాసులు ప్రయాణికులు కోరుతున్నారు.

గతంలో కూడా చాలాసార్లు వాహనాలు అదుపుతప్పి వాగులో పడిపోయిన సంఘటన చోటు చేసుకున్నాయి ఇప్పటికైనా ఉన్నత అధికారులు మేల్కొని తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రెడ్డిపలి లో గర్బినీలకు పోషకాహార పదార్థాలు అందజేత

సి కే న్యూస్ చెగుంట ప్రతినిధి :చేగుంట మండల్ రెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో .పోషక ఆహార కిట్లను గర్భిణీలకు పంపిణీ చేశారు గర్భిణీలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ మరియు సూపర్వైజర్ షైనీ సువర్ణ జి ఎం ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు

ఎన్నికల నియమ నిబంధనలు అనుగుణంగా ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

- ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి, ఐపీఎస్.
- ఎలక్షన్ కోడ్ అమలు, పాటించాల్సిన నియమాలు, ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై నియోజకవర్గాల పోలీస్ నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ
- ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికబద్ధమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలి
- సమస్యాత్మక/అతి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే ట్రబుల్ మాంగర్స్, నేర చరిత కల్గిన వారిని బైండోవర్ చెయ్యాలి
- రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించాలి
- ఎన్నికల సమయంలో నగదు, మద్యం మరియు ఇతర వస్తువుల అక్రమ రవాణాకు కళ్లెం వేసేలా చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీ ముమ్మరం చెయ్యాలి
- ఎలక్షన్ సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: జిల్లా ఎస్పీ

సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి రవికుమార్:ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలు, పాటించాల్సిన నియమాలు, ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలపై జిల్లాలోని నియోజకవర్గాల పోలీస్ నోడల్ అధికారులు మరియు పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ఎన్నికల ప్రక్రియలో నోటిఫికేషన్ విడుదలైనప్పటీ నుండి నామినేషన్ దాఖలు దశ నుంచి ఎన్నికల ఫలితాల ప్రకటన వరకు పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ స్వేచ్ఛాయుత, పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు.

అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సమస్యాత్మక/అతి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, డిఎస్పీ/సీఐ/ఎస్సైలు గ్రామ సందర్శ న చెయ్యాలని, రాజకీయ నాయకులు, గ్రామా పెద్దలు, ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించాలని, గ్రామాల్లో అశాంతి, ఎలాంటి అల్లర్లు, గొడవలు ఉత్పన్నం కాకుండా ప్రణాళిక బద్దంగా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతి సెక్టార్ పోలీస్ ఆఫీసర్ వారి పరిధిలోని గ్రామాలు మరియు పోలింగ్ స్టేషన్ల సందర్శించాలని, అక్కడ చేపట్టవలసిన భద్రతా చర్యలు, గత ఎన్నికలలో జరిగిన వర్గవిభేదాలు, రాజకీయ గొడవలు, ప్రస్తుత స్థితిగతులు సమీక్షించి పై అధికారులకు తెలియజేయాలన్నారు.

గత ఎన్నికల్లో బూత్ స్థాయిలో జరిగిన గొడవలు, అవకతవకలు, అక్రమాలు, నేర కార్యకలాపాలు వంటి అనేక అంశాల ఆధారంగా రూపొందించిన వల్నరబుల్ మ్యాపింగ్ ను బట్టి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం పటిష్ట బందోబస్తు, కేంద్ర సాయుధ బలగాల మోహరింపుతో తగిన భద్రతపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఎలక్షన్ సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గత ఎన్నికల సంబంధించిన కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన పూర్తి చెయ్యాలని, ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే ట్రబుల్ మాంగర్స్, కమ్యునల్ ఆఫెండర్స్, నేర చరిత కల్గిన వారిని బైండోవర్ చెయ్యాలని సూచించారు. పెండింగ్ %చీదీఔం%ను ప్రత్యేక టీంతో త్వరితగతిన ఎగ్జిక్యూట్ చెయ్యాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆయుధ లైసెన్స్ కలిగిన వారి వద్ద ఉన్న మిగిలిన ఆయుధాలను డిపాజిట్ చేయించాలన్నారు.

ఎన్నికల సమయంలో నగదు, మద్యం మరియు ఇతర వస్తువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేలా జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీ ముమ్మరం చెయ్యాలని, 24 ఫ్లయింగ్ స్క్వాడ్ లు క్షేత్రస్థాయిలో పటిష్టంగా పర్యవేక్షణ చేయాలని, సీజ్ చేసిన నగదు, నగలు, వస్తువులు, మద్యం వగైరా వివరాలను ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ (%జుూమీ%) యాప్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేసి నోడల్ ఆఫీసర్స్ కు తెలియజేయాలని, సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు తక్షణమే ప్రతిస్పదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, %ూూ్రా% (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, ఏఆర్ %ూూ్రా% అశోక్ బాబు, డిఎస్పీలు కిషోర్ బాబు, రామరాజు, అశోక్ వర్ధన్, %జష్ట్ర%. శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఎలక్షన్ సెల్ సీఐ వి. సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు మరియు తదితరులు పాల్గొన్నారు.

సైలో బంకర వల్ల నష్టపోతున్న కిష్టారం వాసులను ఆదుకోవాలి .

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.
బొగ్గు సైలోబంకర్ వల్ల కిష్టారంలోని అంబేద్కర్ నగర్ బీసీ కాలనీ ఇతర ప్రాంతాలవాసులు అనేక రకాల ఇబ్బందులు పడి జీవిస్తున్నారని సింగరేణి యాజమాన్యం వారిని పట్టించుకోకుండా ఇబ్బంది పెడుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విమర్శించారు కిస్తారంలో జరిగిన జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ సింగరేణి వలన భూములు కోల్పోయి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక అనేక రకాల ఇబ్బందులు పడి జీవిస్తున్న కృష్టారం వాసులకు శైలు బంకర్ ఏర్పడుతూ ముఖ్యంగా అంబేద్కర్ నగర్ బీసీ కాలనీ పాత ఎస్సీ కాలనీ తీవ్రంగా నష్టపోయి అంబేద్కర్ కాలంలో ప్రతి ఇంట్లో జ్వరాలు నొప్పులు ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నారని బంకర్ తొలగించాలని లేదా మా ఊరికైనా నష్టపరిహారం చెల్లించి తొలగించాలని అంబేద్కర్ నగర్ వాసులు ఆందోళన చెందుతుంటే సింగరేణి యాజమాన్యం నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తుందని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు ప్రజలకు బాధలు ఇబ్బందులు అనారోగ్య సమస్యల దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి సమస్యను పరిష్కరించాలని లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ పోరాటానికి పోరాటానికి భారత కమ్యూనిస్టు పార్టీ మద్దతు ప్రకటిస్తుందని ఈ ఉద్యమంలో భాగస్వాములై ప్రజల పక్షాన పోరాడుతామని ప్రజల పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం అని పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని దానికి సిపిఐ ఎర్రజెండా ఎప్పుడూ ముందుంటుందని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ సత్తుపల్లి టౌన్ నాయకులు పాలకుర్తి వీరయ్య మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ నాయకులు ఎస్కే రంజాన్ బి సిపిఐ నాయకులు పాలకుర్తి నాగేశ్వరరావు పాలకుర్తి రాజు వాడపల్లి నాగమణి రామాల నాగమణి కడల్ శ్రీవాణి వాడపల్లి నాగమణి కొండ నాగరత్నం బాగా నిర్మల నక్క మరియమ్మ జంగం సుగుణ నక్క కాంతమ్మ కడారి విజయ ఎస్ కే జాన్వి కండే లక్ష్మి సండే సత్యం నక్క రాములు నక్క రామకృష్ణ అక్క సంసోన్ నక్క సుందరం కనకయ్య పాలకుర్తి ప్రభుదాసు చింతపండు రామకృష్ణ పాలకుర్తి జగన్ సుమారు 300 మంది పాల్గొన్నారు.

"ప్రజాగళం" సభ భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలి - దామచర్ల జనార్దన్

19మార్చి సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)ఆదివారం జరిగిన "ప్రజాగళం" సభలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ సభలోభద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దామచర్ల జనార్దన్ అన్నారు.

- ☛ లక్షలాదిమంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతం?బీజేపీ, టీడీపీ, జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతో నభవిష్యత్ అన్నట్టు విజయవంతమైంది.
- ☛ మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులంతా పాల్గొన్ని సభను విజయవంతం చేశారు. అయితే ట్రాఫిక్ జామ్ వల్ల వేలాదిమంది సభకు రాలేకపోయారు.
- ☛ ప్రధానమంత్రి ఈ సభ ద్వారా ఒకటి స్పష్టం చేశారు. ఏపీ ప్రజల కష్టాలు తనకు తెలుసని, వచ్చే ఐదేళ్లు ఎంతో కీలకమైనవని ఆయన చెప్పారు, ఏపీ ప్రజలకు అండగా ఉంటానన్నారు.
- ☛ 5సంవత్సరాల జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని,అవినీతి, దోపిడీలో అధికార వైసీపీ నేతలు పోటీ పడ్డారని సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారన్నారు.
- ☛ ఆరోగ్య శ్రీ సహా అనేక పథకాలకు కేంద్రం నిధులిస్తున్నా ఏపీ ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ అంతా తామే ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటోందని ప్రధాని చెప్పింది నూటికి నూరుపాళ్లు నిజమని తెలిపారు.లక్షలాదిమంది ప్రజలు హాజరైన సభకు పోలీసులు ఇచ్చే భద్రత ఇదేనా? దాదాపు 12కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయిందని స్వయంగా ప్రధాని హాజరైన సభ వైపు జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా? పోల్స్ ఎక్కినవారు దిగాలని, వారిని స్థానిక పోలీసులు నియంత్రించాలని స్వయంగా ప్రధానే చెప్పారంటే పోలీసు వైఖరి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చునని ఆగ్రహం వ్యక్తంచేశారు.
- ☛ ప్రధాని భద్రత, జనం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పోలీస్ బాస్ లు ఎందుకు పట్టించుకోలేదో చీ

ప్రతి మంగళవారం స్త్రీలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించబడును.

డాక్టర్ స్వర్ణలత మేడం మెడికల్ ఆఫీసర్.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 19. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం స్త్రీలకు అన్ని రకాలుగా పరీక్షలు నిర్వహించబడునని వారికి ప్రత్యేకమైన వైద్య%శీ% నిర్వహించబడును ఈ అవకాశం మండలంలోని ప్రజలు శ్రీలు వినియోగించుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజశ్రీ. వెంకటేశ్వర్లు హెచ్ ఈ ఓ . సూపర్వైజర్ సువర్ణ కుమారి ఎం పి హెచ్ స్ మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

మార్కాపురంలో కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్.

MARKAPUR RURAL PS
MARKAPUR RURAL PS

సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి రవికుమార్. ప్రజలు ప్రశాంతమైన వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకునేలా భరోసా కల్పిస్తూ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు త్వరలో జరగబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చేపడుతున్న ముందస్తు చర్యల్లో భాగంగా శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించుటకుగాను ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి, ఐపియస్., గారి ఆదేశాల మేరకు మార్కాపురం పోలీసులు మార్కాపురంలో కేంద్ర పోలీసు బలగాలు (%దీూఖీ%), సివిల్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శక నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, ఎన్నికల్లో ప్రజలు అధైర్య పడకుండా నిర్భయముగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ సంసిద్ధంగా సన్నద్ధంగా ఉందని, ఎన్నికలను ప్రశాంత యుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

వీధి కుక్కల దాడిలో బాలుడికి గాయాలు

వలిగొండ సీకే న్యూస్ ప్రతినిధి ఇటీవల కాలంలో కుక్కలు మనుషులపై దాడి చేస్తున్న ఘటనలు తరచూ చూస్తున్నాం సరిగ్గా అలాంటి సంఘటనే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని మల్లేపల్లి గ్రామంలో మంగళవారం రోజున చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మన వలిగొండ మండలంలోని మల్లేపల్లి గ్రామంలో మల్ల మల్లికార్జున్, పల్లెర్ల చరణ్ బాలురు వీధిలో ఆడుకుంటుండగా అటుగా వచ్చిన వీధి కుక్క వారిపై దాడి చేసి గాయపరిచింది. దీంతో వారిని ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఇలాంటి సంఘటనలు రోజురోజు ఎక్కువ అవుతుండడంతో కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలని ప్రభుత్వానికి ,ప్రజా ప్రతినిధులకు ప్రజలు మొరపెట్టుకుంటున్నారు

టి యు ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా సురుపంగ గణేష్ నియామకం

వలిగొండ సీకే న్యూస్ ప్రతినిధి :భువనగిరి నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులుగా సురుపంగ గణేష్ ను నియమిస్తున్నట్లు నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టోఫర్ ఆదేశాల మెరకు మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రం లో నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా సురుపంగ గణేష్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులకు నియోజకవర్గ అధ్యక్షుల కు కృతజ్ఞతలు తెలిపారు ఉద్యమకారుల బలోపేతానికి కృషి చేస్తానని గణేష్ అన్నారు ఈ సమావేశంలో కదిరేణి స్వామి మల్లం వెంకన్న మంటి రమేష్ శంకర్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సువిధ ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా అనుమతులు తీసుకోవాలి.

కలెక్టర్ AS దినేష్ కుమార్.

19మార్చి సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)

మంగళవారం ఒంగోలు లో జిల్లా కలెక్టర్ గారి వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ %ూూ% దినేష్ కుమార్ గారి ఆధ్వర్యంలో పొలిటికల్ పార్టీల సమక్షంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల సంబందించిన మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ కోడ్ అమలులోకి వచ్చిన నాటినుండి కోడ్ అమలు మీద జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో పనిచేస్తున్నారని తెలిపారు. 2019 ఎన్నికల అప్లికేషన్ ద్వారా అనుమతులు పొందటం జరిగింది నేడు 2024 ఎన్నికలకు సువిధా యాప్ ద్వారా కూడా ఆన్ లైన్ లో అనుమతులు పొందే అవకాశం కేంద్ర ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ అవకాశాన్ని అభ్యర్థులు పార్లమెంట్, మరియు అసెంబ్లీ అభ్యర్థులు తమకు కావలసిన అనుమతులు సువిధా యాప్ ద్వారా పొందాలి, బహిరంగ సభలు, ర్యాలీలు, వెహికిల్, మైకులు, లౌడ్ స్పీకర్లు, ఇంకా అనేకమైన అనుమతులు 48 గంటల ముందు సువిధా యాప్ ఆన్ లైన్ ద్వారా, గాని అప్లికేషన్ పెట్టుకొని గాని అనుమతులు తీసుకోనే అవకాశం ఎన్నికల సంఘం కల్పించింది. ఈ అనుమతులు ఇవ్వటానికి పార్లమెంట్ కు ఒక అధికారి, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గనికి ఒక అధికారిని నియమించడం జరిగింది, ఈ ఆన్ లైన్ విధానం కేంద్ర ఎన్నికల కమిషన్ పెట్టటం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, ట్రైని కలెక్టర్ సౌర్య మాన్ పాటిల్,%ణ=ా% శ్రీలత, జిల్లా ఎలక్షన్ సెల్ సూపరంటెండ్ శ్రీనివాసరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైసీపీ దామరాజు క్రాంతికుమార్, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ %ణ% ఆదినారాయణ , బీజేపీ.. బసినేపల్లి రాజశేఖర్, టీడీపీ కాలీషా బేగ్, అనిల్,సిపిఎం.. %ాణ% అసిఫ్,రఘురామ్,%దీూా% కాకి ప్రసాద్, ఆమ్ ఆద్మీ.. సుదర్శన్,

సమాచార కమీషన్ ప్రక్షాళనకు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన అభినందనీయం

- కాంగ్రెస్ పార్టీతోనే సమాచార హక్కు చట్టం సాధ్యమైంది
- కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం స"హ" కార్యకర్తలు సహకరించాలి
- లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు దేశ అభివృద్ధికి మలుపు
- భువనగిరిలో అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి:- డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు
- కాంగ్రెస్ బలహీనమైతే దేశం బలహీనం అవుతుందన్న వర్రె

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 19:గత ప్రభుత్వంలో ఆర్టిఐ చట్టం నిర్వీర్యం అయ్యిందని దాని ప్రక్షాళనకు కట్టుబడి ప్రభుత్వం పనిచేస్తుందని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. ఆలేరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి ప్రేమ సేవా సదనం డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా ఆన్లైన్ విధానంలో ఆర్టిఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. దేశ సమగ్రతను దేశభక్తి,బహుళ జాతుల సంస్కృతులను లౌకికవాదం సమానత్వం రక్షించబడాలంటే దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కులాలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలోని 16 కులాల కార్పొరేషన్ల ఏర్పాటుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ ప్రభుత్వం దీర్ఘకాలిక నిర్ణయాలు అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విజన్ ను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందన్నారు. కావున ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ఎక్కువ లోక్ సభ స్థానాలు గెలిచే బాధ్యత తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలోనే సమాచార హక్కు చట్టం విద్యాహక్కు చట్టం గృహహింస చట్టం పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాజంలో జరుగుతున్న అవినీతిని బయటకు తీసేందుకు ఆర్టిఐ కార్యకర్తలు నిత్యం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టిఐ చట్టం సామాన్యుడి గౌరవం పెంచిందని గతంలో అధికారులు సామాన్యులను పరిగణలోకి తీసుకునేవారు కాదని ఆర్టిఐ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 150 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం అధికారులకు ఏర్పడిందన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లను కొద్ది రోజుల్లోనే నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఈ రోజు పేర్కొనడం హర్షనీయమన్నారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలు నిజం కావాలంటే సమాచార హక్కు చట్టం పూర్తిస్థాయిలో అమలు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు గుర్తించకపోవడం దారుణమని మేధావులు ఉద్యోగులు జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఓటు ద్వారానే మన దేశ అభివృద్ధి ఆధారపడి ఉందని దీనిని దేశంలోని యువత ప్రతి ఇంట్లో తమ కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన కోరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో భువగిరి లోక్ సభ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. కొందరు కేంద్రంలో ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. దీనిని మేధావి వర్గం ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్రమాధ కృష్ణారెడ్డి సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాష్ట్ర కార్యదర్శి ప్రేమ సేవా సదనం డైరెక్టర్ మొహమ్మద్ ఖుర్షీద్ పాషా ఆకవరం మోహనరావు డా. లక్ష్మి నారాయణ శివలింగం సురేష్ బాల స్వామి సోమి రెడ్డి జాన్సన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయం కోసం కృషి చేయాలి

రాష్ట్ర ఉపాధ్యక్షులుదామాచర్ల జనార్ధన్

19 మార్చి సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)టీడీపీ విజయం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని దామాచర్ల జనార్దన్ అన్నారు మంగళవారం ఉదయం ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు ఒంగోలు నగర కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఒంగోలు మాజీ శాసనసభ్యులు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ దామచర్ల జనార్దన్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ అందరకీ ఒక్క బూత్ అప్పజెప్పడం జరుగుతున్నది,మీకు ఇచ్చిన బూతు పరిధిలో మెజార్టీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలి,ఆ బూత్ పరిధిలో బూతు ఇంచార్జి, సెక్షన్ ఇంచార్జిలు, డివిజన్ ప్రెసిడెంట్ లతో సమన్వయ%శీ% చేసుకుంటూ ముందుకు పోవాలి బూతు పరిధిలో పూర్తి వివరాలతో ఓటర్ల వివరాలు కులాల వారీగా, ప్రాంతాలవారీగా పూర్తిగా అవగాహన ఉండేవిధంగా పనిచేయాలి,బూత్ పరిధిలో మీకు ఏటువంటి సమస్య వచ్చినా మీరు నా దృష్టికి తీసుకురండి,మీ బూత్ పరిధిలో పెద్ద పెద్ద కుటుంబాలను ను కలవడం,వారితో మాట్లాడటం, న్యూట్రల్ సభ్యులు ను కలవడం, ఎవరైనా వైసీపీ గాని టీడీపీ గాని అసంతృప్తులు పిలుచుకొని మాట్లాడటం చేయండిమీ బూత్ పరిధిలో మెజారిటీ తీసుకురావడం కోసం కృషి చేయండి, ఈ 50 రోజులు మీరు ప్రతిరోజు బూతులోకి వెళ్ళండిప్రతిరోజు 50 కుటుంబాలు లెక్కన టార్గెట్ పెట్టుకొని అందరితో మాట్లాడే విధంగా ప్రణాళికలు పెట్టుకోండి... ఒక కుటుంబాన్ని ఈ 50 రోజుల్లో మూడు నుంచి ఐదు సార్లు కలిసే విధంగా ప్రయత్నాలు చేయండి ఈ కార్యక్రమం లో కొఠారి నాగేశ్వరావు, బొల్లినేని వాసుకృష్ణ, పల్లపోతు దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగినది.

ప్రజాగళం సభ భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలి - బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు

19మార్చి సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య) దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన చిలకలూరి పేట బొప్పాడి ప్రజాగళం సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నాతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలి

లక్షలాదిమంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతం?బీజేపీ, టీడీపీ, జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతో నభవిష్యత్ అన్నట్టు విజయవంతమైంది. మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులంతా పాల్గొన్ని సభను విజయవంతం చేశారు. అయితే ట్రాఫిక్ జామ్ వల్ల వేలాదిమంది సభకు రాలేకపోయారు. ప్రధానమంత్రి ఈ సభ ద్వారా ఒకటి స్పష్టం చేశారు. ఏపీ ప్రజల కష్టాలు తనకు తెలుసని, వచ్చే ఐదేళ్లు ఎంతో కీలకమైనవని ఆయన చెప్పారు, ఏపీ ప్రజలకు అండగా ఉంటానన్నారు. 5సంవత్సరాల జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని,అవినీతి, దోపిడీలో అధికార వైసీపీ నేతలు పోటీ పడ్డారని సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారన్నారు. ఆరోగ్య శ్రీ సహా అనేక పథకాలకు కేంద్రం నిధులిస్తున్నా ఏపీ ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ అంతా తామే ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటోందని ప్రధాని చెప్పింది నూటికి నూరుపాళ్లు నిజమని తెలిపారు. లక్షలాదిమంది ప్రజలు హాజరైన సభకు పోలీసులు ఇచ్చే భద్రత ఇదేనా? దాదాపు 12కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయిందని స్వయంగా ప్రధాని హాజరైన సభ వైపు జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సినబాధ్యత పోలీసులకు లేదా? పోల్స్ ఎక్కినవారు దిగాలని, వారిని స్థానిక పోలీసులు నియంత్రించాలని స్వయంగా ప్రధానే చెప్పారంటేపోలీసువైఖరిఎలాఉందోఅర్థంచేసుకోవచ్చునని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రధాని భద్రత, జనం, ట్రాఫి

దృశ్యాల వెనుక అదృశ్య ప్రయోజనాలు!

అందరూ వేషాలు వేస్తారు, మాటలూ చెబుతారు. కానీ, అందరి పప్పులూ ఉడకవు. ఏమి చూపించినా, ఏమి చెప్పినా, జనానికి ఏమి కనిపించిందన్నదే ముఖ్యం. దర్పా ప్రదర్శించబోతాం, జనం మాత్రం దర్పాన్ని చూస్తారు. మంచితనం చూపబోతాం, మెతకదనమే కనిపించవచ్చు. అప్పుడిక మార్గం ఏమిటంటే, ఎట్లా కనబడితే అనుకున్న ప్రయోజనం దొరుకుతుందో, అట్లా కనిపించగలగాలి. అదొక విద్య. దానికో శాస్త్రం ఉంది. కొందరు నిపుణులున్నారు. ఈ ఇంద్రజాలికులు, జనం దృక్వలయంతో యథేచ్ఛగా విన్యాసాలు చేయగలరు. అబ్బురపరిచి, తన్మయపరిచి, వశీకరణం చేసుకోగలరు. వారు కనికట్టు చేసినప్పుడు, ఒక దృశ్యాన్ని చూసినప్పుడు పారవశ్యం కలుగుతుంది. మనకు కలిగే మనోభావాలు ఎవరో సంకల్పించి జొప్పించినవి అని కనిపెట్టలేము. నాడీమండలం పూర్తిగా పరాధీనం అయిపోతుంది. ఏది హితవో ఏది కాదో విచక్షణ ఉండదు. నరేంద్రమోదీ ద్వారక దగ్గర చేసిన పని ఏదో, ఆయన కేవలం తన సొంత భక్తిలో భాగంగా చేసి ఉంటారని, లేదా, యథాలాపంగా జరిగి ఉంటుందని అనుకోలేము. ఆ ప్రక్రియ అంతటినీ దృశ్యీకరించి ప్రపంచంతో పంచుకున్నారు కాబట్టి, దానికి ఒక సార్వజనీన విలువ ఉంటుంది, ఒక ప్రయోజనమూ ఉంటుంది. ఆయనను అట్లా చూసిన ప్రజలు రకరకాల భావసంచలనాలను పొంది ఉంటారు. అట్లా పొందడం కోసమే ఆ సన్నివేశం ఏర్పడి ఉంటుంది. మోదీ వంటి నాయకుడి ప్రతిక్షణమూ, ప్రతిచర్యా అతి జాగ్రత్తగా ముందస్తు రూపకల్పనతో, నిర్దిష్ట లక్ష్యంతో నిర్మితమవుతుంది. అందుకోసం పెద్ద పటాలమే పనిచేస్తూ ఉంటుంది. ఎన్నో రాచకార్యాలతో ఎంతో పనిఒత్తిడిలో ఉండే పదవిలో ఉన్నారు మోదీ. పైగా, ఎన్నికలు సమీపిస్తున్నందున, రాజకీయమైన పనిభారం కూడా ఆయన మీద చాలా ఉన్నది. వీటన్నిటి మధ్య ఆయన ద్వారక సందర్శన చేశారంటే, స్వామి కార్యంతో పాటు స్వకార్యం కూడా ఉండి ఉండాలి. ఈ మధ్య నరేంద్రమోదీ ఎక్కడికి ఏ అధికారిక, రాజకీయ కార్యక్రమానికి వెళ్లినా, అక్కడికి సమీపంలోని గుడులు గోపురాలను సందర్శిస్తున్నారు. రామ మందిర ప్రతిష్ఠకు ముందు అయితే, దేశవ్యాప్తంగా అనేక దేవాలయాల్లో ఆయన ఆలయసేవ చేశారు, నిద్రచేశారు. వీటన్నిటిని గమనిస్తున్నవారు, ఆయన దేశానికి ప్రధానమంత్రా, ప్రధాన అర్చకుడా అని హాస్యాలు కూడా చేశారు. రెంటికి మధ్య సరిహద్దులు చెరిగిపోయే కాలంలో జీవిస్తున్నామని ఆ వేళాకోళాల వారికి తెలియనట్టుంది. మోదీ తమ పార్టీ బలాన్ని 370కి, కూటమి బలాన్ని 400కు పెంచే మహాకార్యంలో ఉన్నారు. ద్వారక సందర్శనతో సహా అన్ని ఆలయ పర్యటనలూ ఆ మహాకార్యంలో భాగాలే.

ఒక వయసు వచ్చిన తరువాత రామా, కృష్ణా అనుకోవాలని పెద్దవాళ్లు చెబుతుంటారు. పార్టీ సహచరులలో ముప్పాతిక వయసు వచ్చినవారందరినీ వానప్రస్థానికి పంపించివేసిన నరేంద్రమోదీ, తాను మాత్రం ముచ్చటగా మూడోసారి పదవికి సిద్ధపడుతున్నారు. పదవిలో ఉంటూ కూడా రామా, కృష్ణా అనుకోవడంలో ఆయనకు పుణ్యం, పురుషార్థం రెండూ ఉన్నాయి. అయోధ్య కార్యక్రమంతో రామస్మరణ జరిగింది, ద్వారక విన్యాసంతో కృష్ణ కృష్ణ అని కూడా అనుకున్నారు. మరోపక్క వారణాసిలో హరహరమహదేవుడు కూడా సిద్ధమవుతున్నాడు. ద్వారక శిథిలాలు ఉన్న సముద్రభాగంలో నీటిలోపల మోదీ కూర్చుని, నెమలీకలు సమర్పించి భక్తి ప్రదర్శించిన దృశ్యాన్ని చూసి, చాలా మంది ప్రజలు పులకించిపోయి ఉంటారు. రామాలయాన్ని మోదీయే సాధించారని ఒక వాడుక స్థిరపడిన వాతావరణంలో, ఇప్పుడు మరో అవతార పురుషుడి రాజ్యస్థానంలో, ఎంతో ప్రమాదానికి సిద్ధపడి భక్తి ప్రదర్శించడం ఆయనను జనహృదయాలలో మరొక మెట్టు ఎక్కించింది. మ్లేచ్ఛ నామం కలిగిన అరేబియా సముద్రం నుంచి ద్వారకను పైకి తీసుకురాగలిగిన ధీరుడు అని కూడా మోదీ మీద అంచనాలు పెరిగి ఉండవచ్చు. మోదీ అనే ఒక సజీవ విగ్రహాన్ని తాము సంకల్పించిన రూపురేఖలతో నిర్మించడానికి, వాటిని మెచ్చేటట్టుగా ప్రజలను తీర్చిదిద్దడానికి గత దశాబ్దంగా జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగానే ద్వారక రంగస్థలం రూపొందింది.

అట్లాగని, నరేంద్రమోదీకి భక్తి లేదని కాదు. భక్తినివేదనను ఈ రూపంలో ప్రదర్శించి, ప్రచారం చేయడంలో ఉద్దేశం వ్యక్తిగతం కాదు. ఆయన వంటి రాజకీయనాయకుడు ప్రదర్శించే అన్ని వ్యక్తిత్వ లక్షణాలూ వాస్తవంలో ఉండనక్కరలేదు. హిమాలయాల్లో పర్వతగుహల్లో ధ్యానం చేయడం, సముద్రతీరంలో వాలుకుర్చీలో సేదతీరడం, సఫారీ వాహనం మీద వేటగాడి వేషంలో సంచరించడం, డిస్కవరీ ఇంటర్వ్యూ కోసం వనవిహారం చేయడం, సముద్రం ఒడ్డున స్వచ్ఛభారత్ చేయడం... బహుముఖ ప్రజ్ఞలు, సకల కళలు ఉన్న మహానాయకుడుగా మోదీ కనిపించి, ఆశ్చర్యపరుస్తారు. ధీరుడు, వీరుడు, కర్కశుడు, కారుణ్యమూర్తి, విహారి, వినోది, భక్తుడు, ఈ వ్యక్తిత్వాలను అన్నిటిని జనహృదయాలలో ప్రతిష్ఠించిన ప్రజాసంబంధాల ప్రచారవ్యవస్థను అభినందించవచ్చు.

వేషభాషలు, ఇతర ప్రదర్శనలు రాజకీయరంగంలో ఎప్పటినుంచో ఉన్నాయి. గాంధీజీకి తన ఆహార్యమే పెద్ద రాజకీయ ఆయుధం. చైనా నేత మావోసేటుంగ్ 1960 దశకం మధ్యలో కమ్యూనిస్టు పార్టీలో బలహీనపడినప్పుడు, 73వ ఏట యాంగ్సీ నదిని మరోసారి ఈది, తన దృఢత్వాన్ని ప్రదర్శించాడు. ప్రజలకు తెలుగుదేశం పార్టీ ఆరంభదినాల్లో ఖాకీ డ్రెస్‌లోనూ, తరువాత కాషాయంలోను ఎన్టీయార్ ఉద్దేశించిన ప్రయోజనాలు రాజకీయమైనవే. బేఖాతరు జులాయి అధ్యక్షుడిగా కనిపించడం వల్లనే డొనాల్డ్ ట్రంప్ 2020లో ఓడిపోయారు. జో బైడెన్ తనను తాను అమెరికాకు అవసరమైన అనుభవశాలినని అనుకుంటుంటే, ప్రజలు మాత్రం ఇప్పుడు తడబడునడకల నీరస వృద్ధుడిగా చూస్తున్నారు. భౌతిక శాస్త్రంలోనే కాదు, రాజకీయాలలోనూ 'ఆప్టిక్స్' దృశ్యనిర్వహణగా ఇప్పుడు మంచి డిమాండ్‌లో ఉన్నది. 'ఆప్టిక్స్'ను సమర్థంగా నిర్వహించాలని బీజేపీ అనుకోవడం సహజమే. అందుకు కావలసిన హంగు, సమర్థతా కూడా ఆ పార్టీకి ఉన్నాయి. మరి వ్యూహకర్తలు సంకల్పించిన దృశ్యాలను జనం వడగట్టుకోరా? ఆ కనికట్టులోకి అందరూ జారిపోతారా? మోదీ ద్వారక సన్నివేశాన్ని ప్రశంసాపూర్వకంగా చూసేవారు, నిజంగా ఆయన ప్రయత్నంలో రాజకీయ ఉద్దేశ్యాలు లేవని అనుకుంటారా? లేక, భక్తిని రాజకీయాలకు వాడుకోవడం కాక, రాజకీయాలనే భక్తివ్యాప్తికి ఉపయోగించుకుంటున్నారని మెచ్చుకుంటారా? ఆలయ సందర్శనల మధ్య విరామంలో, రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ లేదా గగన్‌యాన్ వ్యోమగాముల ప్రకటన కార్యక్రమంలోనో మోదీ కనిపిస్తారు. వైజ్ఞానిక, మౌలిక వసతుల అభివృద్ధివాదిగా ప్రదర్శిస్తున్న మరో ముఖాన్ని కూడా ప్రజలు సీరియస్‌గా తీసుకుంటారా? దైనందిన జీవితానికి ఎంతో కీలకమయిన అవసరాలను నెరవేర్చడంలో విఫలమైన నాయకుడి ముఖాన్ని మరచిపోతారా? ఓటు మీట నొక్కేముందు ఏ ముఖం వారికి గుర్తుకు వస్తుంది?దవాస్తవమైన, భౌతికమయిన కష్టనష్టాలు, స్థితిగతులు ప్రధానం కాకుండా, ఉద్వేగపూరిత ప్రపంచంలోకి పంపించడం ఈ ప్రక్రియల లక్ష్యం. చారిత్రక అన్యాయం, వర్తమానంలో దాని నివృత్తి, ఒక ప్రజాసమూహంపై కృత్రిమ ఆధిక్య ప్రదర్శన, ఇవన్నీ వాస్తవజీవితాన్ని మెరుగుపరిచేవి కావు. ద్వేషాన్ని కల్పించి, అది లక్ష్యంగా చూపే కల్పిత శత్రువుని నిర్మూలించి, కృత్రిమ ఉపశమనాన్ని, బూటకపు విజయభావాన్ని పొందే మేధావరణంలో విచక్షణ, హేతువులకు ప్రవేశమే ఉండదు.

ఫోటో, వీడియో ఏదైనా కానీ, దృశ్యం అనేది బలమైన కమ్యూనికేషన్ సాధనం. అటువంటి దృశ్యంలో ఆలోచనాత్మక సందేశం కాక, ఉద్వేగాత్మక సందేశాన్ని దట్టించినప్పుడు, వీక్షకుల మనసులో అది ముద్రలనే వేస్తుంది. పదే పదే ఒకే ముద్ర పడినప్పుడు, ఆలోచనకు ఉద్వేగం అవకాశమివ్వనపుడు, ప్రజల ఎంపికలు వారిచేతిలో ఉండవు. మరబొమ్మలుగా మారిపోతారు. తమ మీద తాము అదుపుతప్పిపోతారు. రాజకీయ దృశ్యశాస్త్రజ్ఞులు దానినే కోరుకుంటారు. దీనికి ఔషధం ఏమిటి? ఉద్వేగం మీద ఆలోచన పైచేయి కావడం ఎట్లా? పారవశ్యం నుంచి, పూనకం నుంచి మనిషి విచక్షణాయుత హృదయాన్ని ఉద్ధరించడం ఎట్లా? ప్రతి దృశ్యం వెనుక ఉండే అసలు అర్థాన్ని ఆవిష్కరించడం ఎట్లా? మీడియాను వినోద సాధనంగా, సమాచార సాధనంగా మాత్రమే కాకుండా, ఒక రాజకీయ పరికరంగా కూడా అర్థంచేసుకోవాలి. ప్రతి అక్షరాన్ని, శబ్దాన్ని, దృశ్యాన్ని వడగట్టకుండా లోపలికి తీసుకోగూడదు, సంశయించకుండా స్వీకరించకూడదు.

యుక్తవయసులోనే రక్తపోటు, మధుమేహం సమస్యలు

అనారోగ్యకర ఆహారం, జీవనశైలి దుష్ఫలితాలు

కొలన్ లేదా రెక్టమ్ కేన్సర్ ముప్పు

వయసు మీద పడుతుంటే అనారోగ్య సమస్యలు పలకరిస్తుండడం సహజం. కాల క్రమేణా కణాల నష్టం కారణంగా ఇవి తలెత్తుతాయి. అంటే, యుక్త వయసులో ఉన్న వారికి వ్యాధుల ముప్పు ఉండదని కాదు. అనారోగ్యకర జీవనశైలి కారణంగా కొన్ని రకాల వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం యువతీ యువకులకు సైతం ఉంటుంది.

రక్తపోటు

రక్తపోటు ఆరోగ్యవంతులైన వారిలో 120/80 ఉండాలి. అయితే, దీనిని మించి అధిక రక్తపోటుకు గురైతే మాత్రం అది గుండె ఆరోగ్యాన్ని, మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. గుండె పోటు లేదా బ్రెయిన్ స్ట్రోక్ రిస్క్ ను ఎదుర్కోవాల్సి వస్తుంది. కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉంటే చిన్న వయసులోనే వారసుల్లో ఇవి కనిపించొచ్చు. ఇటీవలి కాలంలో మనం 40–50 ఏళ్ల మధ్యలో సెలబ్రిటీల మరణాలు చూస్తున్నాం. యువతీ యువకులు డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోవడం కనిపిస్తోంది. గుండెకు సంబంధించి ఎక్కువ ముప్పు కలిగించే వాటిల్లో అధిక రక్తపోటు ఒకటి. అందుకే కనీసం మూడు లేదా ఐదు నెలలకు ఒకసారి బీపీ చెక్ చేయించుకోవాలి.

టైప్ 2 మధుమేహం

టైప్ 2 మధుమేహం రిస్క్ కూడా యువతీ యువకుల్లో పెరుగుతోంది. 14 నుంచి 25 ఏళ్ల వయసులోపు వారిలో ఈ కేసులు 20 శాతం పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. మధుమేహం బారిన పడిన వారు దీన్ని నియంత్రణలో పెట్టుకోకపోతే అది శరీరంలోని కీలక అవయవ వ్యవస్థను దెబ్బతీస్తుంది.

ఆస్టియో పోరోసిస్

చిన్న వయసులో ఎముకల సాంద్రత ఎక్కువగా ఉంటుంది. 35 ఏళ్లకు వచ్చిన తర్వాత ఎముకలు ఈ సాంద్రతను క్రమంగా కోల్పోతుంటాయి. ఆస్టియోపోరోసిస్ సమస్య బారిన పడిన వారిలో ఇది మరింత వేగంగా జరుగుతుంది. అంటే ఎముకలను బలహీన పరుస్తుంది. దీంతో ఫ్రాక్చర్ల ముప్పు పెరుగుతుంది. జారి పడిపోయినా, బ్యాలన్స్ తప్పినా ఫ్రాక్చర్ల బారిన పడుతుంటారు. సాధారణంగా 50 ఏళ్ల పైబడిన వారిలో ఈ రిస్క్ ఎక్కువ. కానీ నేటి జీవనశైలితో 30, 40 ఏళ్లల్లోనూ దీని బారిన పడుతున్నారు.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, రోజువారీ వ్యాయామం చేస్తూ నిశ్చలమైన జీవనశైలికి దూరంగా ఉండాలి. ఉప్పు, చక్కెర వినియోగాన్ని తగ్గించాలి. పీచు పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మద్యపానం, సిగరెట్లకు స్వస్తి చెప్పాలి. ఏడాదికోసారి అయినా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.

బవెల్ కేన్సర్

దీన్నే పేగు కేన్సర్ అని కూడా అంటారు. చిన్న పేగు, పెద్ద పేగు, పురీష నాళం (రెక్టమ్)లో ఎక్కడైనా ఇది రావచ్చు. దీనికి కచ్చితమైన కారణాలను ఇప్పటికీ గుర్తించలేదు. కాకపోతే అతిగా మద్యం సేవించే వారు, ఫైబర్ లేని ఆహారం తీసుకునే వారికి రిస్క్ ఎక్కువని పలు అధ్యయనాల్లో గుర్తించారు. ఎక్కువగా యుక్తవయసులో వారు దీని బారిన పడుతున్నారు. 1950ల్లో పుట్టిన వారితో పోలిస్తే 1990ల్లో పుట్టిన వారికి దీని రిస్క్ రెట్టింపు ఉంటుందట.

35 శాతం మందికి బీపీ

ఐసీఎంఆర్ నివేదిక వెల్లడి

కొంత మెరుగ్గా తెలుగు రాష్ట్రాల పరిస్థితి

దేశ జనాభాలో 11 శాతం మందికి మధుమేహం

దేశంలో మధుమేహ బాధితుల సంఖ్య వేగంగా పెరిగిపోతోందని, బీపీ బాధితులు కూడా ఎక్కువేనని ఇండియాస్ మెటబాలిక్ హెల్త్ రిపోర్ట్ (ఐసీఎంఆర్) వెల్లడించింది. జనాభాలో 11 శాతం మందికి మధుమేహం ఉందని పేర్కొంది. మరో 15 శాతం మంది ప్రీడయాబెటిక్ స్టేజిలో ఉన్నారని తెలిపింది. బీపీతో బాధపడుతున్న వారి సంఖ్య తక్కువేం కాదని, మొత్తంగా 35.5 శాతం మంది రక్తపోటు బాధితులేనని వెల్లడించింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయని తెలిపింది. ఈ పరిశోధనా పలితాలను లాన్సెట్ జర్నల్ కూడా ప్రచురించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అసాంక్రమిక వ్యాధుల భారాన్ని అంచనా వేయడానికి ఈ అధ్యయనం చేపట్టినట్లు ఐసీఎంఆర్ శాస్త్రవేత్తలు తెలిపారు. ఇందులో భాగంగా 1,13,043 మంది నుంచి నమూనాలు సేకరించి, విశ్లేషించామని వివరించారు. ఈ నివేదిక ప్రకారం.. మధుమేహం, బీపీ బాధితుల విషయంలో తెలుగు రాష్ట్రాల పరిస్థితి కొంతవరకు మెరుగ్గానే ఉందని చెప్పారు.

మధుమేహ బాధితులు ఎక్కువగా గోవా, పుదుచ్చేరి, కేరళ, చండీగఢ్, ఢిల్లీలలో ఉన్నారని, ఈ జాబితాలో తెలంగాణ 17వ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 19వ స్థానంలో నిలిచాయని తెలిపారు. తెలంగాణలో 9.9 శాతం, ఏపీలో 9.5 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారని చెప్పారు.

వంగా యానిమాల్.. దాడి ఇంకా కొనసాగుతూనే ఉంది

సాధారణంగా ఏ సినిమా అయినా రిలీజ్ కు ముందు కొన్ని రికార్డులు సృష్టిస్తోంది. విడుదల తర్వాత ఇంకొన్ని రికార్డులు క్రియేట్ చేస్తోంది. కానీ గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఓ చిత్రం మాత్రం రిలీజై మూడు నెలలు కావొస్తున్నా రికార్డులు సృష్టిస్తూనే ఉంది. ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న ఆ మూవీ.. అక్కడ కొత్త రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఇంతకీ ఆ మూవీ ఏంటంటే.. యానిమల్. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న హీరోహీరోయిన్లుగా టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన యానిమల్ మూవీ.. బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయిన విషయం తెలిసిందే. రూ.900 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి బ్లాక్ బస్టర్ అయింది. తెలుగులో కూడా ఈ చిత్రానికి మంచి వసూళ్లు వచ్చాయి. బాక్సాఫీస్ వద్ద అనేక రికార్డులు బ్రేక్ చేసి సంచలనం సృష్టించింది.

అయితే ఈ మూవీ ఎంతటి హిట్ అయిందో.. అంతటి విమర్శలు కూడా అందుకుంది. చాలా మంది ప్రముఖులు యానిమల్ సినిమాపై విమర్శలు గుప్పించారు. కొన్ని సీన్స్, డైలాగులపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కానీ ఈ సినిమా.. ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతోంది. ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ మూవీ.. పలు రికార్డులను బద్దలుకొట్టింది. వరుసగా ఆరు వారాలపాటు నెట్ ఫ్లిక్స్ టాప్ 10 లిస్ట్ లో నిలిచింది. ఇటీవల రిలీజ్ అయిన సినిమాల్లో ఎక్కువ మంది చూసిన సినిమాగా యానిమల్ రికార్డు సృష్టించింది. 6.2 మిలియన్ వ్యూస్ ను దక్కించుకుంది. ఇండియాలోనే కాకుండా ప్రపంచ దేశాల్లోని సినీ అవర్స్ కూడా ఈ మూవీని ఓటీటీలో ఆదరిస్తున్నారు. అయితే షారుక్ ఖాన్ డంకీకి 4.9 మిలియన్ వ్యూస్ రాగా, ప్రభాస్ సలార్ కు 1.6 మిలియన్ వ్యూస్ వచ్చాయి. ఇప్పుడు ఆ రెండు మూవీలను యానిమల్ వెనక్కి నెట్టింది.

స్టోరీ లైన్ ఇదే..
దేశంలో రిచ్చెస్ట్ పర్సన్ అయిన బల్బీర్ సింగ్ (అనిల్ కపూర్) కొడుకు రణ్ విజయ్ (రణబీర్ సింగ్). ఎవరినైనా సరే ధైర్యంగా ఎదిరిస్తాడు. చిన్నతనం నుంచే నాన్నంటే ఎంత ప్రేమ. కానీ బల్బీర్ సింగ్ బిజినెస్ లలో బిజీగా గడుపుతూ కొడుకు రణ్ విజయ్‌ను పట్టించుకోడు. కొన్ని విషయాల్లో ఇద్దరి మధ్య గొడవలు మొదలవుతాయి. దీంతో గీతాంజలి (రష్మిక)ని పెళ్లి చేసుకుని అమెరికా వెళ్లిపోతాడు హీరో. కొన్నేళ్ల తర్వాత తండ్రిపై హత్యాయత్నం జరిగిందని తెలిసి వెంటనే తన భార్య, పిల్లలతో ఇండియాకు వస్తాడు. వచ్చాక ఏం జరిగిందనేది మిగతాస్టోరీ.

సిజ్లింగ్ ప్రగ్యా జైస్వాల్ బికినీలో జారి పోయింది

తమన్నా రవీషింగ్ పోస్!

మైండ్ బ్లాక్ చేసిన మంచు లక్ష్మి

మంచు లక్ష్మి తెలుగు చిత్రసీమలో ప్రముఖ నటి, నిర్మాత, బుల్లితెర హోస్ట్. ఆల్ రౌండర్ నైపుణ్యంతో మంచు ఫ్యామిలీకే వన్నె తెచ్చిన మహిళ. ఇటీవల మంచు లక్ష్మి సోషల్ మీడియాల్లోను స్పీడ్ గా ఉన్నారు. రెగ్యులర్ గా ఇంటర్నెట్ లో అబ్బురపరిచే ఫోటోషూట్లను షేర్ చేస్తుంటే, వాటిని అభిమానులు జోరుగా వైరల్ చేస్తున్నారు. ఇటీవలే తెల్ల చీరలో ఎంతో అందంగా కనిపించిన ఫోటోలను షేర్ చేసిన లక్ష్మి మంచు ఇంతలోనే ఈరోజు పూర్తి కాంట్రాస్టుగా కొత్త లుక్ తో ప్రత్యక్షమైంది. ఈ లుక్ కి ఇన్ స్టా హీటెక్కుతోంది.

లక్ష్మీ లుక్ సంథింగ్ స్పెషల్ గా ఆకర్షిస్తోంది. బ్రౌన్ లిప్ షేడ్, పింక్-టింటెడ్ చిక్స్, కాజల్ మాస్కరా లాడెన్ కనురెప్పలతో అందమైన మేకప్ లుక్ లో మంచు లక్ష్మి కనిపించింది. లక్ష్మి మంచు శరీరంపై అక్కడక్కడా టాటూలు ఎంతో అందంగా ఒద్దికగా ఒదిగిపోయి కనిపిస్తున్నాయి. ముఖ్యంగా లక్ష్మీ మంచు బోల్డ్ లుక్ ని చూడగానే ఫ్యాన్స్ మైండ్ బ్లాక్ అయిందంటూ కామెంట్ చేస్తున్నారు. లక్ష్మీ మంచు ఇన్నర్ ని ధరించి స్వేచ్ఛగా అందాలను ఎలివేట్ చేసిన తీరుకు మంత్ర ముగ్ధులు అయిపోతున్నారు. ఆ మెడలో ధరించిన హెవీ వర్క్ డిజైనర్ హారం తనలో హాట్ కంటెంట్ ని పదింతలు పెంచింది. యాన్ ఓడే టు ది ఆస్కార్స్ అనే ట్యాగ్ తో ఈ ఫోటోషూట్ ని షేర్ చేసింది.

మంచు లక్ష్మి మునుపెన్నడూ చూడనంత హాట్ గా కనిపిస్తోంది అంటూ అభిమానులు దీనికి కాంప్లిమెంట్లు ఇస్తున్నారు. నిజానికి హాలీవుడ్ లో నటిగా కెరీర్ ప్రారంభించి, టాలీవుడ్ కి వచ్చిన లక్ష్మీ మంచు కెరీర్ లో కొన్ని ఫైనెస్ట్ క్యారెక్టర్లతో హృదయాలను గెలుచుకున్నారు. ఇటీవల హాలీవుడ్ కి మళ్లీ వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారని గుసగుసలు వినిపించాయి. రాజ్ అండ్ డీకే లాంటి ప్రతిభావంతులు లక్ష్మీ మంచులోని ట్యాలెంటును భవిష్యత్ లో సద్వినియోగం చేసేందుకు ఆస్కారం ఉందని, వెబ్ సిరీస్ లలో నటించేందుకు ఛాన్సుందని కూడా నెటిజనుల్లో చర్చ సాగింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. పిట్టకథలు, మాన్ స్టర్ లాంటి సినిమాల తర్వాత లక్ష్మి మంచు పెద్ద తెరపై కనిపించలేదు. తదుపరి తన ప్రణాళికలు ఏమిటన్నది కూడా వెల్లడి కావాల్సి ఉంది.